

# సూర్య

www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

గురువారం,25 సెప్టెంబర్ 2025

8 పేజీలు

# ఉపముఖ్యమంత్రి హామీ

## మత్స్యకారుల ఆందోళన విరమణ





- ఫలించిన జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్ కృషి
- ఆనందంలో మత్స్యకారుల కుటుంబాలు
- రెండు రోజుల ధర్నాకు లభించిన ఫలితం
- మత్స్య సంపద పెరిగి జీవనోపాధిపై ఆశలు

**యు.కొత్తపల్లి,మేజర్‌న్యూస్ :** పారిశ్రామిక కాలుష్యాల వల్ల తమ జీవనోపాధికి ముప్పు వాటిల్లుతుందని గత రెండు రోజులుగా ఉప్పాడ సెంటర్లో చేస్తున్న ఆందోళనలను మత్స్యకారులు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇచ్చిన హామీతో బుధవారం సాయంత్రం నుంచి ఆందోళను విరమించినట్లు జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు.

సముద్ర తీరంలో ఉన్న పరిశ్రమల నుంచి వ్యర్థాలు సముద్రంలో కలవడం వల్ల మత్స్య సంపద నశించి పోవడంతో తమ జీవన ఉపాధి కోల్పోతు న్నామంటూ గత రెండు రోజులుగా ఆందోళన వ్యక్తం చేస్తున్న మత్స్యకారులతో బుధవారం ఉదయం యు.కొత్తపల్లి మండలం ఉప్పాడ సెంటర్లో జిల్లాకలెక్టర్ షణ్మోహన్‌మాట్లాడారు.మత్స్యకారులు ఎదుర్కొం టున్న సమస్యలు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, పిఠాపురం నియోజకవర్గ శాసనసభ్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ దృష్టిలో ఉన్నాయని, ఈ సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అంతవరకు సంయమనం పాటించి ప్రభుత్వానికి జిల్లా అధికార

- తరువాయి 2లో..

## ప్రకృతి వ్యవసాయం - రైతు భవిష్యత్తుకు

# సుస్థిర మార్గం



- రసాయన రహిత ఆహారంతో ఆరోగ్యకర సమాజ నిర్మాణం
- ప్రకృతి వ్యవసాయ దిశలో రైతులు చర్యలు తీసుకోవాలి
- జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి

**అనపర్తి,మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన Community Natural Farming (APCNF) పథకం ద్వారా రైతులు పర్యావరణ హితమైన వ్యవసాయ విధానాలను అవలంబిస్తున్నారనీ, ఆ దిశలో కృషి చేస్తున్న రైతుల నుంచి ప్రేరణ పొందాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి పేర్కొన్నారు. బుధవారం అనపర్తి మండలం సావరం గ్రామాన్ని సందర్శించి, ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతుతో ముఖాముఖి మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ, ప్రకృతి వ్యవసాయం ద్వారా నేల ఉరుకులు పెరిగి, పంటల నాణ్యత మెరుగుపడుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ విధానంలో ప్రధానంగా సింథటిక్ ఎరువులు, పురుగుమందులు వాడకపోవడం వలన మంచి

- తరువాయి 2లో..

# అట్రాసిటీ కేసుల్లో బాధితుల రక్షణ, దోషులకు శిక్షలు, బాధితులకు పునరావాస చర్యలు

## - జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్





**అమలాపురం,మేజర్‌న్యూస్ :** అట్రాసిటీ కేసుల్లో బాధితుల రక్షణ, దోషులకు శిక్షలు, బాధితుల పునరావాసంతో పాటుగా సత్వర న్యాయానికి చర్యలు చేపడుతూ చట్టాలు పౌర హక్కుల పట్ల సమాజంలో విస్తృత అవగా హన కల్పించేందుకు పర్యవేక్షక కమిటీ సభ్యులు అంకితభావంతో పాటుపడాలని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ తెలిపారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ నందు మూడవ త్రైమాసిక ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ పౌరహక్కుల రక్షణ చట్టంపై జిల్లాస్థాయిలో విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులతో నిర్వహించారు. తొలుత గత సమావేశపు మినిట్స్ పై తీసుకున్న చర్యలను జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారత అధికారిణి జ్యోతిలక్ష్మి దేవి సభ్యులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధ్యత కుటుంబాలకు నష్టపరి హారాలు అందించడంలో జిల్లా ఆరో స్థానంలో నిలిచిందన్నారు. సాంఘిక సంక్షేమ వసతి గృహాలలో మౌలిక వసతుల మరమ్మ త్తుల పరిశీలనకు ప్రత్యేక అధికారి ఇంజనీరు విచ్చేసి నెలాఖరు నాటికి సమగ్ర ప్రతిపాదనలు

- తరువాయి 2లో..

# రంపచోడవరం ప్రత్యేక జిల్లా ఏర్పాటు చేయాలి

## - ముఖ్యమంత్రికి ఎమ్మెల్యే శిరీషా దేవి వినతి



**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** రంపచోడవరం కేంద్రంగా ప్రత్యేక జిల్లా ఏర్పాటు చేయాలని రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ మిరియాల శిరీషా దేవి విజ్ఞప్తి చేశారు. రంపచోడవరం నియోజకవర్గంలో సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును శిరీషా దేవి కలిసి విజ్ఞప్తి చేసారు.అడ్డతీగల నుండి ఏలేశ్వరం వరకూ రహదారి నిర్మాణం చేపట్టాలని, రాజవొమ్మంగి మండలం కిర్రాబు మడేరు వాగుపై ఆనకట్ట చేపట్టాలనికోరారు.

- తరువాయి 2లో..

# వీధి కుక్కల నివారణకు సుప్రీంకోర్టు ఆదేశాలను అమలు చేయండి



- వీధి కుక్కలకు యాంటీ బర్త్ కంట్రోల్ వ్యాక్సిన్లు అందించాలి
- శాసనమండలి సభ్యులు వంక రవీంద్రనాథ్

**పెరవలి,మేజర్‌న్యూస్ :** వీధికుక్కలనివారణకు సుప్రీంకోర్టుఇచ్చిన ఆదేశాల ను తక్షణమే అధికారులు అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యులు వంక రవీంద్రనాథ్ అన్నారు. వీధి శునకాల సంఖ్య విపరీతంగా పెరిగిపౌరజీవనానికి తీవ్ర ఇబ్బం దులు కలగజేస్తున్నాయి అన్నారు. వీధి కుక్కలు ఒక్క తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రిలో 19218 ఉన్నట్లు అధికారులు తెలియజేశారని వాటిలో 6635 వీధి సునకాలకు యాంటీ బర్త్ కంట్రోల్ ఆపరేషన్స్ నిర్వహించారు అన్నారు.

- తరువాయి 2లో..

# అట్రాసిటీ కేసుల్లో బాధితుల రక్షణ, దోషులకు శిక్షలు, బాధితులకు పునరావాస చర్యలు

మొదటిపేజి తరువాయి

సమర్పించాలని ఆదేశించారు. వసతి గృహాలలో అంతగా అవసరం వాడకంలోలేని యంత్ర పరికరాలను అవసరమైన వసతి గృహానికి తరలించి వినియోగించుకోవాలన్నారు. వసతి గృహ బాలబాలికల ఆరోగ్య పరిరక్షణకై బేసిక్ ఎమర్జెన్సీ కొరకు ఐసిఐసిఐ లాంబార్డ్ గ్రూపు ఇన్సూరెన్స్ ను సిఎస్ఆర్ ద్వారా ప్రవేశపెట్టడం జరిగిందని, తద్వారా రూ.50 వేలు బీమా పరిహారం అందుతుందన్నారు. ఎస్సీ ఎస్టీలకు జాతీయ గ్రామీణ ఉపాధి ఆమె పథకం ద్వారా పశువుల కొట్టాలు కొబ్బరి ట్రెంచులు, ఉపాధి పనులు, కాలనీలలో అంతర్గత రోడ్లు కంపోస్ట్ పిట్లు వంటి పనుల ద్వారా కేటాయించిన రూ.65.16 లక్షలలో 48 శాతం వీరి సంక్షేమానికి వెచ్చించడం జరిగిందన్నారు. జిల్లా పరిశ్రమల కేంద్రం ద్వారా 44 యూనిట్లకు గాను రూ 376 లక్షలు కేటాయించడం జరిగింద న్నారు.పౌర హక్కు ల చట్టాన్ని ఎస్సీ,ఎస్టీల పట్ల జరిగే వివక్ష, హింస, అవమానాలు, ఓదార్పు కోసం రచించారని, చట్ట ఉనికిని కాపాడేందుకు కమిటీ సభ్యులు సమర్ధవంతంగా పనిచేయా లన్నారు. కేసుల గురించి ప్రసంగిస్తూ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాల ను పటిష్టంగా అమలు చేస్తూ, నమోదైన కేసుల బాధితులకు సకాలంలో నష్టపరిహారం అందించి సత్వర న్యాయం చేకూర్చాలని అధికారులను ఆదేశించారు. గత త్రైమాసికంలో నమోదైన, పెండింగ్ అట్రాసిటీ కేసులు పౌరహక్కుల ఉల్లంఘన, బాధితులకు న్యాయం పరిరక్షణ చర్యలు, పరిహారాలు చెల్లింపు బాధితులపై జరిగిన సామాజిక రాజకీయ ఆర్థిక హక్కులు ఉల్లం ఘన బాధితులకు ప్రత్యక్ష నష్టాలు ఆస్తి నష్టం గాయాలు జరిగిన సంఘటనలపై ఎఫ్ఐఆర్ నమోదు దర్యాప్తు పురోగతి చార్జి సీటు ఫైలింగు కోర్టుల్లో పెండింగ్ కేసులు, సంబంధిత కేసుల పురోగతిపై అధికా రులతో సమీక్షించారు. అట్రాసిటీ, పౌరహక్కుల ఉల్లంఘనపై నమోదైన కేసుల పరిష్కారంలో అధికారులు తక్షణమే స్పందించి బాధితులకు తగు న్యాయం చేకూర్చాలన్నారు. అట్రాసిటీ కేసులు తరచుగా నమోదు కాకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టడంతో పాటుగా అట్రాసిటీ సంభవించు ప్రాంతాలలో పోలీస్ నిఘాతో పాటుగా సామాజిక అవగాహన కార్యక్రమాలు, సామాజిక వైష్యమ్యం, లక్షిత వర్గాల హక్కుల రక్షణకు సంబంధించిన అపరాదాలు వంటి అంశాల పట్ల అప్రమత్తంగా వ్యవహరిస్తూ దాడులను సమర్ధవంతంగా నివారించాలన్నారు. ఈ చట్టంలో కులం పేరుతో దూషించిన ఏదైనా కారణాలతో వీరిపై అఘాయిత్యాలకు పాల్పడిన కఠినమైనటువంటి శిక్షలతో పాటుగా ఆ కేసు తీవ్రతను బట్టి జీవిత ఖైదీ కూడా అమలయ్యేలా ఈ చట్టంలో ఉందన్నారు. ప్రతి నెలా 30వ తేదీన ప్రతి మండలంలోని ఒక గ్రామంలో పౌరహక్కుల దినోత్సవాన్ని పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకొని చట్టాలపై అవగాహన కల్పిస్తూ కేసుల నమోదును ఇంకా తగ్గించాలన్నారు. జిల్లా ఎస్పి రాహుల్ మీనా మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు న్యాయం చేసేందుకు ముందుగా ఎఫ్ఐఆర్ నమోదు చేసి కేసుల దర్యాప్తు పూర్తి చేసి, నిర్దేశించిన సమయం లోపు చార్జి షీటు దాఖలు చేయాలన్నా రు. కమిటీ సభ్యులు పోలీస్ స్టేషనుకు వచ్చినప్పుడు వారితో గౌరవంగా పోలీస్ అధికారులు మెలగాలన్నారు. ఎస్సీ, ఎస్టీ కేసులకు సంబంధించి కులధ్రువీకరణ పత్రాలు జారీ చేయాలని ఆర్డీవోలకు ఆదేశాలు జారీ చేశారు. ఎస్సీ, ఎస్టీలకు రాయితీ రుణాలను సత్వరమే అందిస్తామని, వారికి మంజూరైన యూ నిట్లను గ్రౌండింగ్ చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా ఏడు నియోజకవర్గాలలో 25 కేసులు ఉండగా 19 కేసులకు ఎఫ్ఐఆర్ దశలో రూ.12 లక్షలు, చార్జిషీటు దశలో ఆరు కేసులకు గాను రూ.6 లక్షలు పరిహారాలుగా అందించామన్నారు. బాధితులకు నష్టపరిహరం అందించి కేసులు నమోదైనవారికి శిక్ష పడేలా చర్యలు తీసుకుంటున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిట రింగ్ కమిటీ సభ్యులు పుణ్యమతుల రజిని, డిఆర్ఓ కే.మాధవి, ఆర్డీవోలు పి.శ్రీకర్, దేవరకొండ అఖిల, జిల్లాస్థాయి అధికారులు, కమిటీ సభ్యులు మోహన కుమార్, శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.




## ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల విద్యార్ధినుల స్వచ్ఛంధ రక్తదానం

కాకినాడ, మేజర్ న్యూస్ : స్థానిక సాంబమూర్తినగర్‌లో గల ఆదిత్య మహిళ డిగ్రీ కళాశాలలకు చెందిన 50 మంది వరకు విద్యార్ధినులు, రక్తదానం చేశారు అని కళాశాల ప్రిన్సిపాల్ కె. కరుణ తెలిపారు. ఆర్గనైజర్ డా॥ కామరాజు ఆధ్వర్యంలో ది. 24-09-2025న ఎన్.ఎస్.ఎస్. డే సందర్భంగా ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల నందు మెగా బ్లడ్ డోనేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆదిత్య మహిళ డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థినులు అధిక సంఖ్యలో పాల్గొని రక్తదానం చేశారు.

ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ మరియు పి.జీ కళాశాలల అకడమిక్ డైరక్టర్ డా॥ బి.యి.వి.ఎల్. నాయుడు మాట్లాడుతూ ప్రతిఒక్కరు వారి యొక్క రక్త గ్రూపు మీద అవగాహన కలిగి ఉండాలని మారుతున్న వాతావరణం దృష్ట్యా ఎదురవుతున్న ఆరోగ్య సమస్యలను ఎదుర్కోవడంలో ఒక్కొకసారి రక్తం కీలక పాత్ర పోషిస్తుందని, అటువంటి అత్యవసర పరిస్థితులలో ఇటువంటి బ్లడ్ బ్యాంకుల నుంచి రక్తాన్ని పొందవచ్చని పేర్కొన్నారు. ఆదిత్య మహిళ కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ మాట్లాడుతూ తలసేమియా, డయాలసిస్ వంటి వ్యాధులను ఎదుర్కోవడానికి రక్తం అవసరం అవుతుందని అన్నారు. అత్యవసర పరిస్థితులలో రక్తదాతల గురించి ప్రయత్నించకుండా ఈ బ్లడ్ బ్యాంకు ద్వారా అత్యవసర పరిస్థితులలో రక్తాన్ని పొందవచ్చు అని పేర్కొన్నారు. ప్రతి వ్యక్తి రక్తదానం యొక్క అవశక్యతను తెలుసుకోవాలి అని పేర్కొన్నారు.

కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి.నాగ శ్రీకాంత్ మాట్లాడుతూ రక్తం తయారు చేయలేనిది అని, ప్రతి ఒక్కరు స్వచ్చందంగా రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని తెలిపారు. ఆలాగే ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన రోటరి బ్లడ్ బ్యాంక్ ఫౌండర్ డా॥ కామరాజుని, అలాగే ఈ కార్యక్రమములో పాల్గొన్న ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్స్ యమ్.శ్రీనివాస్ రావు, పి.సురేఖ దేవి, అసిస్టెంట్ ప్రొగ్రాం ఆఫీసర్ కె.నవ్య, వాలంటీర్లను మరియు విద్యార్ధినులను అభినందించారు.

# రంపచోడవరం ప్రత్యేక జిల్లా ఏర్పాటు చేయాలి

మొదటిపేజి తరువాయి

చిరుద్యోగులకు సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని, విద్యాభివృద్ధి కి తోడ్పాటు అందించాలని, సంక్షేమ పథకాలు అమలులో ఏజెన్సీకి ప్రత్యేక వెసలుబాటు కల్పించాలని శాసనసభ సమావేశాల్లో ముఖ్యమంత్రికి ఎమ్మెల్యే శిరీషదేవి విన్నవించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతం నుండి ఏలేశ్వరం వెళ్లాలంటే నరకయాతనగా మారిందన్నారు. రహదారి పూర్తిగా పాడైపోయి చెరువు మాదిరిగా పెద్ద పెద్ద గోతులుతో ప్రయాణం చేయడానికి అనువుగా లేదన్నారు. ఈ రహదారి నిర్మాణం అల్లూరి జిల్లా లోని కొయ్యూరు, రాజవొమ్మంగి, అడ్డతీగల, వై.రామవరం, గంగవరం తదితర మండలా లలో వందలాది గ్రామాల ప్రజలకు, ప్రత్తిపాడు నియోజకవర్గంలోని వందలాది గ్రామాలకు చాలా ఉపయోగంగా ఉంటుందన్నారు. ఇదిలా ఉండగా ప్రతీ పనికి వ్యాపారం, వైద్యం, విద్య తదితర అవసరాలు కొరకు ఎక్కువగా ఏలేశ్వరం అవసరం అయి ఉందన్నారు. ఈ దారి సక్రమంగా లేక అనేకమంది రోగులు మార్గంమధ్యలో చనిపోయినట్లు తెలిపారు. తాను ఎమ్మెల్యే గా ఎన్నికైన తరువాత రోడ్లు గుంతలు పూడ్చినప్పటికీ ప్రయోజనం లేదన్నారు. ఏలేశ్వరం మండలం, అడ్డతీగల మండలం గొంటువానిపాలెం గ్రామాల్లో క్వారీ లారీల వలనే రోడ్డు పాడై పోవటానికి ప్రధాన కారణమన్నారు. అలాగే రాజవొమ్మంగి మండలం కిర్రాబు మడేరు వాగుపై ఆనకట్ట చేపట్టాలని దాని ద్వారా వేలాది ఎకరాలు సాగు, త్రాగునీరు ఉంటుందన్నారు. రైతులకు రెండు పంటలు పండించుకోవటానికి ఉపయోగపడుతుందని కోరారు. రంపచోడవరం జిల్లా ఏర్పాటు చేయాలని కోరారు. రంపచోడవరం జిల్లా ఏర్పాటు చేస్తే రంపచోడవరం నియోజకవర్గం పరిధిలోని 11 మండలాలు, పోలవరం తదితర మండలాలు కలిపి ప్రత్యేక జిల్లా చేయాలని కోరారు. గతంలో ముఖ్యమంత్రి హామీ ఇచ్చిన విషయం గుర్తు చేశారు. చిరుద్యోగులయిన ఒప్పంద, పొరుగు సేవల ఉద్యోగులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయాలని కోరారు. వీరు ఇప్పటికే చాలీచాలని జీతాలతో కాలం వెల్లబుచ్చుతున్నారని వీరిలో చాలామంది ఇప్పటికే ఉద్యోగ విరమణ సమయానికి వచ్చారని వీరికి సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని కోరారు. భూములు ఎక్కువగా ఉన్నా ఏజెన్సీలో ఉపయోగం తక్కువే అన్నారు. భూములు ఎక్కువగా ఉన్నాయన్న కారణంతో సంక్షేమ పథకాలు వర్తింపచేయటం లేదన్నారు. సంక్షేమ పథకాలు అమలులో గతంలో ఏజెన్సీ ప్రాంతానికి కొద్దిమేరకు వెసలుబాటు కల్పించినట్లు తెలిపారు. అలాగే రాయితీలు అమలులో వెసులుబాటు కల్పించి న్యాయం చేయాలని కోరారు. రంపచోడవరం, అడ్డతీగల కేంద్రాల్లో విధ్యాభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. అడ్డతీగలలో సాంకేతిక విద్య మరియు మహిళా డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని కోరారు. రంపచోడవరం డిగ్రీ కళాశాల అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. సమస్యలు ముఖ్యమంత్రికి తెలుపగా ఆయన సానుకూలంగా స్పందించినట్లు ఆమె తెలిపారు.

## ఉపముఖ్యమంత్రి హామీ మత్స్యకారుల ఆందోళన విరమణ

మొదటిపేజి తరువాయి

యంత్రాంగానికి సహకరించాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ కోరారు. ఉప్పాడ, మాయాపట్నం, సూరాడపేట, సుబ్బంపేట, కోనపపేట, అమీనాబాద్,మూలపేట,కొత్తపట్నం, పోలవరం, నేమం ఇతర పరిసర ప్రాంతాల నుంచి పాల్గొన్న మత్స్యకారులకు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్..గౌరవ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పంపిన సందేశాన్ని చదివి వినిపించారు. ఉప ముఖ్యమంత్రి పంపించిన సందేశంపై మత్స్యకారులు సంతృప్తి వ్యక్తం చేయడంతో బుధవారం సాయంత్రం నుంచి ఆందోళను విరమించారని జిల్లా కలెక్టరుతెలిపారు.ఈ కార్యక్రమం కాకినాడ ఆర్డీవో ఎస్.మల్లిబాబు, పాడా ఇన్చార్జి పీడీ పి.వేణుగోపాలరావు, ఏఆర్ అదనపు ఎస్పీ శ్రీనివాస, ఏఎస్పీ మానిష్‌పాటిల్‌దేవరాజ్, యు.కొత్తపల్లి తహసీల్దార్ జి.చిన్నారావు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయం - రైతు భవిష్యత్తుకు సుస్థిర మార్గం

మొదటిపేజి తరువాయి

డిమాండ్ ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారులు వివరాలు తెలియ చేస్తూ, స్థానిక విత్తనాలను ఉపయోగించడం, జీవామృతం, నీమాస్త్రం వంటి సహజ పదార్థాలను ఉపయోగించడం, కవర్ క్రాప్స్ వేసి వాటిని మళ్లీ నేలలో కలపడం, మల్చింగ్ వంటి పద్ధతులు అవలంబించడం జరుగుతుందని తెలియ చేశారు.రైతులు సామూహిక ప్రకృతి వ్యవసాయం పద్ధతులను అనుసరిస్తూ, దశలవారీగాఅమలు చేస్తున్నట్లు వివరించారు. విత్తనాలను రైతు సేవా కేంద్రాలద్వారా ప్రతి ఎకరానికి 10 కిలోల చొప్పున కొనుగోలు చేస్తూ, పంటల ఉత్పత్తిలో రసాయనాలపై ఆధారపడకుండా, సహజమైన పద్ధతుల్లో ముందుకు సాగుతున్నారు. ప్రకృతి వ్యవసాయం యొక్క ముఖ్య ఉద్దేశ్యం, నేడు సహజ సిద్ధమైన పంటలకు పెరుగుతున్న డిమాండ్ తీర్చడమే అని తెలిపారు.రైతు రాజగిరి శ్రీనివాస్ తన అనుభవాన్ని పంచుకుంటూ ఒకే రకమైన పంటను పదేపదే కాకుండా, వేర్వేరు పంటలను మార్చి పంట పండించడం వల్ల నేల ఆరోగ్యం మెరుగుపడు తుందన్నారు. రైతు సేవా కేంద్రాలు ద్వారా అందచేసిన విత్తనాలు ఒక ఎకరా లో 10 కేజీలు వినియోగిస్తున్నట్లు తెలిపారు. ఆ విధంగా పది ఎకరాల్లో 30 రకాల నవధాన్యాలు వెదజల్లి ప్రకృతి వ్యవసాయాన్నీ చేయడం జరిగిందనీ తెలిపారు.

పంట సాగులో వర్షపు కాలానికి ముందు ఎండ నేలలో విత్తనాలను చల్లడం వల్ల, వర్షం పడిన వెంటనే అవి మొలకెత్తి సాగుకు తోడ్పడతాయన్నారు. ఇలా సహజ పద్ధతులు నేలలో తేమ నిలుపుతూ ఉత్పాదకతను పెంచుతామనీ వివరించారు.

“ప్రకృతి వ్యవసాయం వలన ఖర్చులు తగ్గాయనీ , పంట నాణ్యత బాగా పెరిగిందన్నారు. నేల బలం పెరగడం వల్ల రెండో సీజన్ పంట కూడా సులభంగా వస్తోందన్నారు. మార్కెట్లో సహజ పద్ధతుల్లో పండించిన ధాన్యం, కూరగాయలకు మంచి ధర లభిస్తోందనీ, ఇది మా కుటుంబానికి ఆర్థికంగా, ఆరోగ్యపరంగా ఎంతో మేలు చేస్తోందని వివరించారు. ఈ సందర్భంలో కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ మాధవ రావు, గ్రామ సర్పంచ్ వారా కుమారి, ఏపీ సిఎమ్ఎఫ్ ప్రాజెక్ట్ మేనేజర్ తాతారావు, రైతులు కె.. సత్యనారాయణ (చిట్టిబాబు), కె .విశ్వనాధ రెడ్డి , ఎం వివి రాఘవ రెడ్డి , ఆర్. శ్రీనివాస్, సొసైటీ సభ్యులు, డీపీఎంలు, జిల్లా ప్రకృతి వ్యవసాయ శాస్త్రవేత్తలు పలువురు రైతులు పాల్గొన్నారు.

## వీధికుక్కల నివారణకు సుప్రీంకోర్టు ఆదేశాలను అమలు చేయండి

మొదటిపేజి తరువాయి

అర్బన్ ప్రాంతాలలో కుక్కల నివారణకు వెంటనే చర్యలు తీసుకోవాలని సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేసినా ప్రభుత్వం స్పందించడం లేదు అన్నారు. రాష్టవ్యాప్తంగా ప్రతీరోజూ వీధి కుక్కల దాడితో అనేక మంది పిల్లలు, పెద్దలు అస్వస్థతకు గురౌతున్నారు మరియు కొన్ని సందర్భాల్లో మరణాలు కూడా సంభవించాయి అన్నారు.

కావున ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రతీ గ్రామంలో వీధి కుక్కల సంఖ్య తగ్గించడం కోసం వీధి కుక్కలకు యాంటీ బర్త్ కంట్రోల్ వ్యాక్సిన్స్ వేయాలి అని ఆయన కోరారు . కుక్క కాటుకు గురైన అపాయం కలగకుండా యాంటీ రేబిస్ వాక్సిన్ అన్ని వీధి కుక్కలకు వేసి ప్రజలను రక్షించాలి అని శాసనమండలి సభ్యులు వంక రవీంద్రనాథ్ కోరారు.

# అరటి ఫైబర్ తయారీ ద్వారా స్థానిక ప్రజానీకానికి జీవనోపాధి మెరుగుపరచాలి

**– జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్**



**అమలాపురం, మేజర్ న్యూస్ :** అరటి ఫైబర్ యూనిట్లు స్థాపించి పర్యావరణ అనుకూల ఉత్పత్తులు తయారీ ద్వారా స్థానిక ప్రజానీకానికి జీవనో పాదులు మెరుగుపరచాలని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ ఉద్యాన, పరిశ్రమల కేంద్రం అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ రాజమహేంద్రవరంలో అరటి నార ఉత్పత్తుల తయారీ యూనిట్‌ను సందర్శించి, అరటి నార ఆధారిత చేతివృత్తి ఉత్పత్తుల తయారీ ప్రక్రియను స్వయంగా ఉద్యాన అధికారి బి.వి.రమణతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఉద్యాన అధికారి రమణ ప్రాజెక్టు గురించి జిల్లా కలెక్టర్ వారికి వివరిస్తూ రావులపాలెం మండలంలో అరటి నార సేకరణ జరుగుతోందని సేకరించిన నార ద్వారా రాజమహేంద్ర వరంలో చేతివృత్తి ఉత్ప త్తుల తయారీ జరుగుతోం దన్నారు. స్థానికంగా అరటి సాగు అవుతున్న రావులపా లెం ప్రాంతంలో అరటి నార ఉత్పత్తి ద్వారా రైతులకు అదనపు ఆదాయాన్ని పెంచడంతో పాటు గ్రామీణ స్థాయిలో చిన్న చిన్న కుటీర పరిశ్రమల ఏర్పాటుతో ఉపాధి అవకాశాలను సృష్టించే అవకాశాలను అరటి ఫైబర్ పరిశ్రమ సృష్టించగలదన్నారు.కోనసీమ జిల్లాలో సుమారు 24వేల ఎకరాలలో అరటి సాగు జరుగుతోందని. ఒక ఎకరం అరటి సాగు నుండి సుమారు 800–1,000 అరటి బొందలు లభిస్తాయ న్నారు ఇవి ఒక్కో చెట్టుకు సుమారు 200 గ్రాముల అరటి నారా మరియు 10 కిలోల వ్యర్థాన్ని ఉత్పత్తి చేస్తాయని. దీని ద్వారా ఒక ఎకరానికి సుమారు 160–200 కిలోల అరటి నారా సేకరించవచ్చునన్నారు. ప్రస్తుత మార్కెట్ ధర ప్రకారం కిలో నారా ధర సుమారు రూ.200లు ఉండటంతో, రైతులకు ఒక ఎకరానికి రూ.32 వేల నుండి రూ.40 వేల వరకు అదనపు ఆదాయం లభిస్తుందన్నారు. అదనంగా, ఒక ఎకరం నుండి లభించే 8–10 టన్నుల వ్యర్థాన్ని పశువుల ఎరువుతో కలిపి నాణ్యమైన వర్మికంపోస్ట్ తయారు చేయవచ్చున న్నారు.పొటాష్ అధికంగా ఉండే ఈ వర్మీ కంపోస్ట్ తయారీ సేంద్రీయ వ్యవ సాయానికి అత్యంత ఉపయోగకరంగా ఉంటుందన్నారు. రైతులు ఈ వర్మికంపోస్ట్‌ను తమ సొంత పొలాలలో ఉపయోగించ డం ద్వారా సాగులో పెట్టు బడి ఖర్చులను తగ్గించుకోవచ్చునన్నారు. లేదా దానిని విక్రయించడం ద్వారా రూ.50 వేల వరకు అదనపు ఆదాయం పొంద వచ్చునన్నారు. ఈ విధంగా, అరటి బొందలను విలువ ఆధారిత ఉత్పత్తులుగా మార్చడం ద్వారా కోనసీమ జిల్లా రైతులకు గణనీయమైన ఆర్థిక లాభాలను ఆర్జించడమే కాకుండా గ్రామీణ స్థాయిలో అనేకమందికి ఉపాధి అవకాశాలు గణనీయంగా లభిస్తాయన్నారు. ఈ సందర్శన సందర్భంగా జిల్లా కలెక్టర్ రావులపాలెంలో అరటి నార సేకరణలో మరియు రాజమహేంద్ర వరంలో చేతివృత్తి ఉత్పత్తుల తయారీలో నిమగ్నమైన యూనిట్ స్థాపకురాలు కృష్ణవేణి సంప్రదించి వారి ప్రయత్నాలను జిల్లా కలెక్టర్ ప్రశంసించారు. ఈ రకమైన ఆవిష్కరణలను విస్తరించడం ద్వారా రైతులు మరియు గ్రామీణ కళాకారులను సాధికారపరచాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ నారలను టెక్స్‌టైల్స్, చేతివృత్తి ఉత్పత్తులు, తాడు లు, బ్రష్‌లు, కుషన్‌లు వంటి వివిధ ఉత్పత్తుల తయారీకి ఉపయోగపడుతున్నాయన్నారు. ఈ పర్యావరణ హిత ప్రక్రియకు కనీస యంత్రాలు కనీస నైపుణ్యం కలిగిన కార్మికులు అవసరమన్నారు, ఈ యూనిట్లు కోనసీమ లోని గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో కుటీర పరిశ్రమలకు అనువైనవన్నారు. రైతులకు అదనపు ఆదాయం, సుస్థిరమైన గ్రామీణాభివృద్ధిని ప్రోత్సహిస్తుందన్నారు. అరటి నార సేకరణ యొక్క ప్రయోజనాలు తెలుపుతూ జనపనార కంటే 1.5 రెట్లు ఎక్కువ బలం కలిగినదని, వ్యర్థాలు లేని పర్యావరణ అనుకూల ప్రక్రియనీ కనీస యంత్రాలు కొద్దిపాటి నైపుణ్యం కలిగిన కార్మికులు అవసరమన్నారు.జీవ అవక్షేపణ ఉత్పత్తుల తయారీ, వ్యవసాయ జీవ వ్యర్థాల తయారీ, అధిక ఎగుమతి సామర్థ్యం కలి గిన కుటీర పరిశ్రమలకు అనువైనదన్నారు. తక్కువ పెట్టుబడి, త్వరిత లాభాలు కలిగి ఉన్న పరిశ్రమన్నారు. అరటి నార గ్రేడ్‌లు అనువ ర్తనాలు, మృదువైన నారతో సింథటిక్ టెక్నాలజీతో కలిపి కలిపి అలంకారం వస్తువులు, బట్టలు, హ్యాంగింగ్స్, టేబుల్ మ్యాట్లు, లేడీస్ బ్యాగ్స్, ఫ్లవర్ వేసెస్, పిల్లల టోపీలు, లాంప్ షేడ్స్ తయారు చేయవచ్చునని, ముతక నారతో కార్పెట్లు, డోర్ మ్యాట్స్, సున్నం/క్లీనింగ్ బ్రష్‌లు, కుషన్ తయారు చేయవచ్చునన్నారు.

# దయాలసిస్ కేంద్రాలు ఏర్పాటు చేయాలి

**– శాసనసభలో ప్రభుత్వాన్ని కోరిన ఎమ్మెల్యే బండారు**



**కొత్తపేట, మేజర్ న్యూస్ :** జిల్లాలో ప్రతీ నియోజకవర్గంలో డయాలసిస్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని కొత్తపేట ఎమ్మెల్యే సత్యానందరావు బుధవారం శాసనసభ సమావేశంలో ప్రభుత్వాన్ని కోరారు.జిల్లాలో క్యాన్సర్,కిడ్నీ వ్యాధి కేసుల సంఖ్య అధికంగా ఉందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. ప్రభుత్వంఈ అంశంలో స్పందించి ప్రత్యేకంగా సర్వే చేయించి కారణాలను విశ్లేషించాలని కోరారు.ఆహార పరిస్థితులు లేదా త్రాగు నీరు తదితర అంశాలపై సర్వే చేయించాలన్నారు.గత ప్రభుత్వంలో నియోజకవర్గనికి ఒక డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేస్తామని చెప్పి ఆ సంగతే విస్మరించారన్నారు.కూటమి ప్రభుత్వ పాలనలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో స్వస్థనారీ సశక్త్ పరివార్ లో భాగంగా మహిళలకు క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు జరుగుతున్నాయని అన్నారు.అదే విధంగా వైద్యఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో కిడ్నీ వ్యాధుల గురించి సైతం ఒక సర్వే నిర్వహించాలని కోరారు.ప్రతి నియోజకవర్గనికి ఒక డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయాలని సూచించారు.

# ఇకపై జాతీయ రహదారి దాబాల వద్ద యాంటీ పార్కింగ్ లేజర్ సిస్టం



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** ఇకపై 16 నెంబర్ జాతీయ రహదారి దాబా హోటల్లో వద్ద వాహనాల పార్కింగ్ పై పోలీస్ వ్యవస్థ ఎటువంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్త తీసుకుంటున్నట్లు జగ్గంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వై ఆర్ కె శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా గండేపల్లి మండలం తాళ్లూరు 16వ నెంబర్ రహదారి పై ఉన్న ఒక దాబా హోటల్ వద్ద యాంటీ పార్ కింగ్ లేజర్ సిస్టం బిగించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ యాంటీ పార్కింగ్ లేజర్ సిస్టం ద్వారా పార్కింగ్ పరిమితికి మించి చేసిన ఎడల సైరన్ మ్రోగుతూనే ఉంటుందని తద్వారా వాహన చోదకులు తగు జాగ్రత్తలు తీసుకుని అనుమతులు లేని ప్రదేశాలలో వాహనాలను నిలుపుదల చేయడం తగ్గుతుందన్నారు.

దీనివలన రోడ్డు ప్రమాదాలు ఆగివన్న వాహనాలను ఢీకొనడం తదితర ప్రమాదాలు తగ్గుతాయని తద్వారా ప్రాణ నష్టం ఉండదని తెలిపారు. యాంటీ పార్కింగ్ లేజర్ సిస్టం విజయవాడకు చెందిన కేవై సొల్యూషన్స్ వారి ద్వారా సాఫ్ట్వేర్ డెవలప్ చేయించి మొదటిగా ప్రయోగాత్మకంగా గండేపల్లి మండలం తాళ్లూరు జాతీయ రహదారిపై ఒక హోటల్ వద్ద నిర్మించడం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దీని పని విధానాన్ని బట్టి జాతీయ రహదారి వెంబడి దాబా హోటల్లో వద్ద ఈ విధానాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.



# అన్నపూర్ణాదేవిగా భక్తులకు దర్శనం

**అమలాపురం, మేజర్ న్యూస్ :** శరన్నవరాత్రి మహోత్సవంలో భాగంగా అమలాపురం మెయిన్ రోడ్డులో వేంచేసి ఉన్న శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి అమ్మవారు బుధవారం శ్రీ అన్నపూర్ణాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు ఉదయం ఆర్యవైశ్య మహిళలచే భగవద్గీత 18 అధ్యాయాలు గీతా పారాయణం, సాయంత్రం శ్రీ లలితా పారాయణం అనంతరం రాత్రి 6 గంటలకు శ్రీ లక్ష్మీ వల్లభ భజన మండలి వారిచే కోలాట ప్రదర్శన అత్యంత వైభవంగా జరిగింది. ఆయా కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# యూరియా సంచులతోఎంపీటీసీల నిరసన...

**– సరిపడా యూరియా అందించి రైతులను ఆదుకోవాలని డిమాండ్**



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** యూరియా కొరత కారణంగా రైతులు ఇబ్బందులు పడుతున్నారని, పిఠాపురం మండలానికి అవసరమగు యూరియాను తక్షణమే ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని పిఠాపురం మండల ఎంపీటీసీ సభ్యులు డిమాండ్ చేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీపీ కన్న బత్తుల కామేశ్వరరావు అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పిఠాపురం మండల ఎంపీటీసీలు ఖాళీ యూరియా బ్యాగులతో నిరసన వ్యక్తం చేశారు. లైసెన్స్ షాపుల పేరుతో యూరియా బ్లాక్ మార్కెట్ కి తరలిపోతుందని, బ్లాక్ మార్కెట్ కు తరలించి, అధిక ధరలకు అమ్మకాలు సాగించి, రైతులను నిలువునా దోచుకుంటున్న దళారులపై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. యూరియా కోసం రైతులు క్యూ లైన్ లో వేచి ఉండే పరిస్థితిలో నెలకొన్నాయని, తక్షణమే తగినంత యూరియాను అందించి రైతులను ఆదుకోవాలని కోరారు. పిఠాపురం మండల వ్యవసాయ శాఖ అధికారి గంగాధర్ మాట్లాడుతూ... మండలంలో 910 హెక్టార్లలో వరి మరియు ఇతర పంటలు సాగవుతున్నాయని, ఇప్పటివరకు పిఠాపురం మండలానికి 1630 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేయడం జరిగిందన్నారు. మండల పరిషత్తు సర్వసభ్య సమావేశానికి పలు శాఖల అధికారులు హాజరు కాకపోవడం పై అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రజా ప్రతినిధులకు కనీస గౌరవం లేకుండా పోతుందని, మూడు నెలలకు ఒకసారి జరిగే సమావేశానికి కనీసం అధికారులు హాజరు కాకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ఏ ఏ శాఖల అధికారులు సమావేశానికి హాజరు కాలేదు తెలపాలని డిమాండ్ చేశారు. ఎంపీడీవో స్వప్న మాట్లాడుతూ... అధికారులకు కొంతమంది సెలవుపై వెళ్లారని, ఎక్సైజ్, పోలీస్, పి.హెచ్.సి మల్లాం, ఏఈ నాడు నేడు శాఖల అధికారులు మాత్రమే హాజరు కాలేదని సమాధానమిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బుర్రా అను బాబు, పలువురు ఎంపీటీసీలు, సర్పంచులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
మీరు చందాదారులుగా చేరాలనుకుంటున్నారా..
సకాలంలో పేపరు అందడం లేదా...
సంప్రదించండి సెల్ : 9989800678
అతి తక్కువ ఖర్చుతో పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, ప్రారంభోత్సవం, శ్రద్ధాంజలి, పేరు మార్పు, లీగల్ ప్రకటనలకు, మీ కార్యక్రమాలకు సంబంధించిన వార్తలు ఏవైనా సరే
సంప్రదించండి. సెల్ : 9032209779

# చట్టబద్ధత లేని లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలి

**– ఆదివాసీ సంక్షేమ పరిషత్ 3898/90**



**ఎటపాక, మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండల కేంద్రంలో బుధవారం ఆదివాసి సంక్షేమ పరిషత్ మరియు టాప్ టెన్ టీం చట్టబద్ధత లేని లంబాడిలను తొలగించాలని భద్రాచలంలో జరిగే ధర్మ యుద్ధం బహిరంగ సభ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బంగారు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రంలో చట్టబద్ధత లేని లంబాడిలను ఎస్టీ జాబితా నుంచి తొలగించి మా నిధులు, నియామకాలు, రిజర్వేషన్లు మాకే కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. 1976సంవత్సరంలో లంబాడిలను ఎస్టీ జాబితాలో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ స్వలాభం కోసం అక్రమంగా చేర్చి ఆదివాసీలను అన్యాయానికి గురిచేసిందని అన్నారు. 1975 నుంచి 1977వరకు దేశంలో ఎమర్జెన్సీ ఉన్న కాలంలో దేశ వ్యాప్తంగా చట్టసభలు పనిచేయని కాలంలో లంబాడీలకు చట్టబద్ధత ఏల వచ్చిందని దుయ్యబట్టారు. స్వతంత్ర్యానికి పూర్వం 1935 సంవత్సరంలో సైమన్ కమిషన్ మరియు 1965 సం.లో లోకూర్ కమిటీ ఇచ్చిన నివేదికల ఆధారంగా ఎస్టీలను గుర్తించాలన్న, తెలంగించాలన్న రాష్ట్రపతి గెజిట్‌తో కమిషన్ ఏర్పాటు చేసి తద్వారా నోటిఫికేషన్ జారీ చేసి రాజ్యాంగంలోని ఆర్టికల్ 342 ప్రకారంగా అసెంబ్లీలో తీర్మానం చేసి దేశ పార్లమెంట్‌లో తీర్మానం అనంతరం రాష్ట్రపతి ఆమోద ముద్రతో ఎస్టీ తెగలలో గుర్తించటం జరుగుతుందని అన్నారు. కానీ ఎటువంటి ఏలాంటి ఆధారాలు లేకుండా 1976లో కలిపినటువంటి లంబాడీలు ఆదివాసీల రాజకీయ, విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాల్ని కొల్లకొడితే చూస్తూ ఉరుకోలేమని ఆవేదనను వ్యక్తం చేశారు. 1976 కంటే ముందు బీసీ(ఏ) కులాల జాబితాలో ఉన్నటువంటి లంబాడీలు 149 జీవో ప్రకారం విద్యాపరమైన అవకాశాల కొరకు ఆనాటి రాష్ట్ర ప్రభుత్వం డియన్‌టీ లుగా గుర్తిస్తే ఈసుంటా రమ్మంటే ఇల్లంతా నాదే అనే చందంగా లంబాడీలు విద్యతో పాటు రాజకీయ, విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలే కాకుండా ఆదివాసీల సంస్కృతి సాంప్రదాయాలను కొల్లకొడుతున్నారని అన్నారు. 1961లో 96,174 మంది ఉన్న లంబాడీల జనాభా నేటికీ 40 లక్షలకు ఎలా ఎగబాకారని ఎద్దేవా చేశారు. విద్య అవకాశాలను అందిపుచ్చుకోడానికి వివిధ రాష్ట్రాలలో హిమాచల్ ప్రదేశ్ మరియు కర్ణాటక రాష్ట్రలలో ఎసి లుగా చత్తీస్ గాడ్, డామన్ డియు, హర్యానా, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, ఉత్తర కండ్ రాష్ట్రలలో ఓబీసీ లుగా ఉన్నటువంటి జాతులు (లంబాడీలు) తెలంగాణ ప్రాంతానికి వలసలు వచ్చి తప్పుడు లెక్కలతో రాజకీయ లాబీయింగ్ చేసుకుంటూ తెలంగాణా ప్రాంతంలో ఆది నుండి ఉన్నటువంటి ఆదివాసీల హక్కులను, రిజర్వేషన్‌లను, ఉద్యోగాలను కొల్లకొడుతున్నారని అన్నారు. 1977 సంవత్సరంలో లంబాడీలను ఎస్టీ తెగలుగా నోటిఫైడ్ చేయలేదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో ముఖ్యకార్యదర్శిగా పని చేస్తున్న ఎస్.ఆర్.శంకరన్ తెలంగాణ ప్రాంత 10 జిల్లాల కలెక్టర్‌లకు లంబాడీలకు ఎస్టీ సర్టిఫికెట్ ఇవ్వకూడదని సర్క్యులర్ జరిచేశారని అన్నారు.తెలంగాణ ఆంధ్ర రాష్ట్రంలో ఉన్నటువంటి ఆదివాసీ ప్రజా ప్రతినిధులు, ఆదివాసీ కుల సంఘ నాయకులు, మహిళలు, విద్యార్థులు ఉద్యోగులు కార్మికులు కర్షకులు మలిదశ లంబాడీల తొలగింపు ఉద్యమానికి సిద్ధం కావాలని, జాతి మనుగడకు బాసటగా నిలువాలని, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో గ్రామ గ్రామన జేఏసీ లు ఏర్పాటు చేసుకొని రాస్తా రోకోలు, ధర్నాలు, వంట వార్పు, ఆదివాసీ మార్చులు, ఉద్యోగులు పెన్ డౌన్ లాంటి నిరసన కార్యక్రమాలతో ఉద్యమాన్ని ఉవ్వెత్తున ముందుకు ఉద్యోగులు, ఉద్యమకారులు, ప్రజా ప్రతినిధులు కదిలి రావాలని పిలుపునిచ్చారు. ఈ నెల 28న భద్రాచలంలో జరిగే ఆదివాసి ధర్మ యుద్ధం సభను విజయవంతం చేయాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ కార్యకర్తలకు, ఆదివాసి ప్రజానీకం పార్టీలకతీతంగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బాడిస వెంకటేశ్వర్లు, కంగాల కోటేశ్వరరావు, తుర్రం అర్జున్, గుండి లక్ష్మణ్, కొమరం మల్లు, కలూరి చలపతి, మడకం జోగయ్య, కారం. వెంకటపతి, సరియం నాగేశ్వరరావు, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ శాంతి అందరి బాధ్యత

**– జె.ఎన్.టి.యు వీసి ప్రొఫెసర్ సి.ఎస్.ఆర్.కె ప్రసాద్**

**– గ్లోబల్ పీస్ & కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పీస్ ఐకాన్ 2025 అవార్డ్స్ ప్రదానం**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరూ ప్రపంచ శాంతి కోసం అహర్నిశలు కృషి చేయాలని జె.ఎన్.టి.యు ఉప కులపతి ప్రొఫెసర్ సి.ఎస్. ఆర్.కె. ప్రసాద్ అన్నారు. ప్రపంచ శాంతి దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్లోబల్ పీస్ & కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పీస్ ఐకాన్ 2025 అవార్డు కార్యక్రమం వీసి ఛాంబర్‌లో ఏర్పాటయింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రొఫెసర్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో ప్రస్తుతం ఎక్కడ చూసినా అశాంతి నెలకొని ఉందన్నారు. ఇందుకు మనుషుల్లో మానవత్వం లోపించడమే ప్రధాన కారణంగా ఆయన వెల్లడించారు. మానవత్వం మరిచిపోతే వినాశనం పెరిగిపోతు ంది అన్నారు. తద్వారా అశాంతి నెలకొంటుంది అన్నారు. ప్రజలంతా శాంతి సమాధానంతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు. గ్లోబల్ పీస్ & కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ అద్దంకి రాజా మాట్లాడుతూ ప్రపంచ శాంతి కోసం పాటుపడినవారిని గుర్తించి వారిని సత్కరించ వల సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అనంతరం ప్రపంచ శాంతి కోసం కృషి చేసిన విశిష్ట వ్యక్తులు డాక్టర్ గీసాల శ్రీనివాస్ (రాజు), డాక్టర్ మానికిరెడ్డి సత్యనారాయణ, డాక్టర్ విప్పర్తి ఐజక్ న్యూటన్ పండు, డాక్టర్ చవ్వకుల సూర్య నరేష్ బాబు, గెద్దం శివ, డాక్టర్ పాడిలం బెన్ని బాబు లను జ్ఞాపిక, ప్రశంసపత్రం, మెడల్ నిచ్చి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సామాజిక వేత్త డా.తురగా సూర్యారావు హాజరయ్యారు.

# జి.రాగంపేటలో శ్రీ ఏగులమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు

**– వేలాది సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్న భక్తులు**

**పెద్దాపురంరూరల్,మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలం, జి.రాగంపేటలో వేంచేసియున్న శ్రీ ఏగులమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు జనసేన పార్టీ నాయకులు అడ్డూరి భాస్కరరావు ఆధ్వర్యంలో ఈ నెల 9 నుండి 21 వరకు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, డిసిసిబి ఛైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు)లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారిని దర్శించుకున్నారు. జాతరలో భాగంగా తొలిరోజు గరగలు, సాయంత్రం కోల సంబరం, తరువాత నుండి కోలాటం, భజన కీర్తనలు పారాయణం, ఛండీహోమం, చిన జాతర, ఆఖరి రోజున పెద్ద జాతర కార్యక్రమాలు నిర్వహించారు. ఆదివారం 21వతేదిన అమ్మవార్కి నైవేద్యాలు సమర్పించి ఊయల ఊగడం, పొంగువేయడం జరిగింది. అదేరోజు గుడి తలుపులు మూసి 3రోజుల అనంతరం తిరిగి తెరిచి, సంప్రోక్షణ కార్యక్రమం చేసి, అమ్మవారి దర్శనభాగ్యం భక్తులకు కల్పించడంతో జాతర కార్యక్రమాలు ముగిసాయి. ఈ జాతరలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా జనసేన పార్టీ అధ్యక్షులు అడపా వెంకటేశ్వరరావు, టిడిపి నాయకులు దూసర్లపూడి ఏసుబాబు, సాంబత్తుల వెంకన్న, జనసైనికులు, వీరమహిళలు, కూటమి నాయకులు, కార్యకర్తలు, సహకరించడం జరిగింది. దీనిలో భాగంగా జనసేన పార్టీ నాయకులు అడ్డూరి భాస్కరరావు, ఉమాపూజిత దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి, గుడి అర్చకులకు, సిబ్బందికి వస్త్రదానం చేశారు.





# ప్రభుత్వ డిగ్రీ కళాశాలను వసతులతో సౌకర్యవంతంగా చర్యలు

**– జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్**



**అమలాపురం, మేజర్ న్యూస్ :** స్థానికంగా పేరూరు నందు ప్రభుత్వ డిగ్రీ కళాశాలను అన్ని రకాల వసతులతో సౌకర్యవంతంగా నిర్మించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ వెల్లడిం చారు. బుధవారం ఈ మేరకు పంచాయితీరాజ్ ఇంజనీర్లు ఈ ఎస్.ఎస్. కంపెనీ ఆర్కిటెక్స్ కార్తీక్ సాయి కాంట్రాక్టర్ యాదగిరి పంచాయతీ రాజ్ డివిజనల్ ఇంజనీర్ రాజకుమార్ లతో భవన నిర్మాణ అంశాలపై క్షుణ్ణంగా చర్చించి మ్యాపులను భవన నిర్మాణ ప్లాను డ్రాయింగ్ విధానం మ్యాపులు, సమగ్ర ప్రాజెక్ట్ నివేదికలను (డిపిఆర్) పరిశీలించి ఆమోదం జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్లాన్ చాలా చక్కగా అన్ని వసతులతో రూపొందించారని, అదే స్థాయిలో డిపిఆర్‌లు కూడా రూపకల్పన చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.2 కోట్ల సిఎస్ఆర్ నిధులతో భవన నిర్మాణ అనుమతులు ఇవ్వడం జరిగిందన్నారు.

# జాతీయ ఫోటోగ్రఫీ ఆర్ట్ షోకేస్‌కు ఆహ్వానం



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఉత్తర్వుల ప్రకారం 'జస్టిస్ ఫర్ ఆల్ త్రో ద లెన్స్ ఆఫ్ లీగల్ ఎయిడెడ్' అనే ఏకీకృత అంశంతో జాతీయ ఫోటోగ్రఫీ ఆర్ట్ షోకేస్ ప్రారంభించామని రంపచోదవరం, అడ్డతీగల జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ మండల న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ ఎం.మురళి గంగాధర్‌రావు తెలిపారు. న్యాయ సహాయం సేవల పరిధి ప్రభావాన్ని సృజనాత్మకంగా ప్రజల ముందుకు తీసుకువెళ్లడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమన్నారు. ఇందులో భాగంగా ఆసక్తి ఉన్న ప్రజలు ఆయా రంగాల్లో ప్రతిభ కలిగిన వారి నుంచి ఫోటోలు, పెయింటింగ్స్, స్కెచ్‌లు, అలాగే గరిష్టంగా ఒక నిమిషం నిడివి గల షార్ట్ వీడియోలను ఆహ్వానిస్తున్నామన్నారు.ఈ పోటీల్లో పాల్గొన దలచిన వారు అక్టోబర్ ఒకటో తేదీ లోపు వారి దరఖాస్తులు జిల్లా ప్రధాన న్యాయమూర్తి కార్యాలయం, జిల్లా కోర్టు రాజమహేంద్రవరం అనే చిరునామాకు అందజేయాలన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు అందిన ప్రజల ఫోటోలు, పెయింటింగ్స్, స్కెచ్‌లు, షార్ట్ వీడియోలను స్క్రీనింగ్ చేసి, రాష్ట్ర న్యాయ సేవ అధికారుల సంస్థకు పంపుతామన్నారు. ఎంపికైన ఉత్తమ కృతులను జాతీయ స్థాయికి పంపి ప్రదర్శనలో భాగంగా చేస్తారన్నారు.

# జగన్మోహన్ రెడ్డి గారిని కలిసిన రఘురామ్



**జగ్గంపేట, మేజర్‌న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి వై యస్ జగన్మోహన్ రెడ్డిని రాష్ట్ర కార్యదర్శి, ప్రత్తిపాడు, కాకినాడ రూరల్ నియోజకవర్గాల పరిశీలకులు ఒమ్మి రఘురాం పార్టీ కేంద్ర కార్యక్రమంలో కృతజ్ఞతా పూర్వకంగా కలిసి తనపై నమ్మకంతో ఇచ్చిన బాధ్యతల్ని శక్తి వంచన లేక నెరవేరుస్తానని తెలియజేసారు. కాకినాడ జిల్లాలో పార్టీ పరిస్థితిని జగన్మోహన్ రెడ్డి గారికి వివరించారు. పార్టీ కమిటీలు అనుబంధ విభాగాల కమిటీలు బూత్ కమిటీల నియామకాలు త్వరితగతిన పూర్తి చేసేలా నియోజకవర్గ సమన్వయకర్తలతో సమన్వయం చేసుకొని నిర్మించాలని జగన్ సూచించారు.

# ఏజెన్సీలో రూ.45 లక్షలు విలువైన గంజాయి పట్టివేత





**– 3 వాహనాలు, 5 మొబైల్ ఫోన్‌లు స్వాధీనం**
**– ప్రధాన నిందితునితో సహా ఐదుగురి అరెస్ట్**

**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలో సుమారు రూ.45 లక్షలు విలువ చేసే గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు రంపచోడవరం డిఎస్పీ జి.సాయి కిరణ్ పర్యవేక్షణలో రాజవొమ్మంగి సీఐ ఎస్ గౌరీ శంకర్ ఆధ్వర్యంలో గంగవరం ఎస్సై బి.వెంకటేష్ వారి సిబ్బందితో వలపన్ని 30 బస్తాల గంజాయిని పట్టుకున్నారు. గంగవరం పోలీస్ స్టేషన్ వద్ద బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో గంజాయి పట్టివేతకు సంబంధించిన వివరాలు డిఎస్పీ సాయి కిరణ్ వెల్లడించారు. గంగవరం గ్రామ శివారు నెమలి చెట్టు వద్ద గంజాయి అక్రమ రవాణా జరుగుతుందన్న సమాచారంపై మంగళవారం సాయంత్రం వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలో ఎండపల్లి వైపు నుండి వచ్చిన ఒక స్కార్పియో వాహనం, ఒక మోటార్ సైకిల్, ఒక మినీ వాహనంలో ప్రయాణం చేస్తున్న వ్యక్తులు పారిపోవడానికి ప్రయత్నించగా వాహనాలను అడ్డగించి, పోలీసులు తనిఖీ చేయగా ఒక వాహనంలో తరలిస్తున్న 900 కిలోల గంజాయి పట్టుబడింది. గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుకున్న గంజాయి విలువ సుమారు 45 లక్షల రూపాయల వరకు ఉంటుందని డిఎస్పీ వెల్లడించారు. గంజాయితో పాటు మూడు వాహనాలు, ఐదు మొబైల్ ఫోన్లు పోలీసులు స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. గంగవరం తాసిల్దార్, మధ్యవర్తుల సమక్షంలో పంచనామా నిర్వహించి గంగవరం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు డిఎస్పీ తెలిపారు. గంజాయి కేసులో ఎ1 ముద్దాయిగా ఒడిస్సా రాష్ట్రానికి చెందిన మల్కన్‌గిరి జిల్లా కమ్వాడ గ్రామానికి చెందిన పరీస్ బిస్వస్ పై కేసు నమోదు చేశారు. అలాగే మల్కానగిరి జిల్లా రాలేగడ గ్రామానికి చెందిన రబేంద్ర ఖార, ఎఎస్ఆర్ జిల్లా దారకొండ పంచాయితీ గుమ్మిరేవులు గ్రామానికి చెందిన ముర్ల లక్ష్మణరావు, మల్కాన్ గిరి జిల్లా కమ్వాడ గ్రామానికి చెందిన సఖనాథ్ రాయ్, తూర్పుగోదావరి జిల్లా గోకవరం డ్రైవర్ కాలనీ కి చెందిన నక్క శివప్రసాద్ పోలీసుల అదుపులో ఉన్నారు. ఈ కేసులో సంబంధం ఉన్న మరో ఇరువురు ముద్దాయిల కోసం గాలిస్తున్నామని డిఎస్పీ తెలిపారు.

నిందితులు ఒక ముఠాగా ఏర్పడి ఒడిస్సా జిల్లా మల్కాన్‌గిరి చిత్రకొండ డివిజన్ పరిధిలోని గ్రామాల్లో గంజాయి కొనుగోలు చేసి అక్కడినుండి రవాణా చేసి రాజమహేంద్రవరం, విజయవాడ, చెన్నై మహారాష్ట్ర పరిసర ప్రాంతాల్లో అధిక ధరలకు గంజాయిని విక్రయించడానికి తరలిస్తుండగా మార్గం మధ్యలో పోలీసులకు పట్టు పడ్డారని డిఎస్పీ వివరించారు. ఏజెన్సీ ప్రాంతాల మీదుగా గంజాయి అక్రమ రవాణా జరగకుండా నిరోధించడానికి గట్టిగా నిఘా ఏర్పాటు చేశామని డిఎస్పీ తెలిపారు. అలాగే గంజాయి అక్రమ రవాణాలో తరచు కేసుల్లో ఇరుక్కునే వ్యక్తుల ఆస్తులు సీజ్ చేయడం, చట్టపరంగా వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. దాడిలో పాల్గొన గంగవరం ఎస్ఐ బి.వెంకటేష్ తో పాటు ఏఎస్ఐ సిహెచ్ వివి మహర్షి, హెచ్‌సి కె.రాంబాబు, కానిస్టేబుల్స్ సిహెచ్ అశోక్, కె.సాయినాథ్, సిహెచ్ వీరబాబు, హోంగార్డ్ కొండబాబును జిల్లా ఎస్పీ అమిత్ బర్ధన్, రంపచోడవరం డిఎస్పీ సాయి ప్రశాంత్ అభినందించారు.

# నూకాలమ్మ గుడికి మైక్ సెట్ సమర్పించిన చిలుకూరి..



**ఏలేశ్వరం, మేజర్‌న్యూస్ :** ఏలేశ్వరం రూరల్ మండలం సిరిపురం గ్రామ దేవత శ్రీ నూకాలమ్మ తల్లిని భారతీయ జనతా పార్టీ కాకినాడ జిల్లా పూర్వ అధ్యక్షులు చిలుకూరి రామ్ కుమార్ దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ధన సహాయంతోనూకాలమ్మ దేవస్థానానికి మైక్ సెట్ సమర్పించి ఆయనకున్న భక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో వేంచేసి ఉన్న అమ్మవార్ల గుడి ఉత్సవాలలో కులమాతాలకతీతంగా అందరికీ భాగస్వామ్యం కలిగి ఉంటుందన్నారు. సంవత్సరానికి ఒకసారి నిర్వహించే జాతరలో మానవ సంబంధాలు మెరుగుపడతాయని ఆయన అభిప్రాయపడ్డారు.

ఈ కార్యక్రమంలో ఆయన వెంట కాకినాడ జిల్లా పూర్వ వైస్ ప్రెసిడెంట్ ఉమ్మిడి వెంకట్రావు, జిల్లా బీజేపీ పూర్వ కార్యదర్శి కొల్ల శ్రీనివాస్, ఏలేశ్వరం రూరల్ మండల బీజేపీ అధ్యక్షులు నీలి సురేష్, జిల్లా బీజేపీ యువ మోర్చ నాయకులు బాలేపల్లి చక్రి, జిల్లా బీజేపీ ఆర్యవైశ్య నాయకులు వెలుగుల హరే రామ్ నూకాలమ్మ తల్లి ఆలయ కన్వీనర్ అనపర్తి భాను, బీజేపీ నాయకులు ధనేకుల వీర భద్రరావ్, వార్డు మెంబర్ చిక్కాల నాని, గ్రామ పెద్దలు తిబిరిశెట్టి సూర్యనారాయణ, కేసరియా హిందూ వాహిని మండల అధ్యక్షులు శిష్టా సుబ్బు, అనపర్తి దుర్గా ప్రసాద్ మరియు ఆలయ కమిటీ పెద్దల చేతుల మీదుగా తదితరుల చేతుల మీదుగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించియున్నారు.

# దేవునికి హుండీకే రక్షణ లేని గత వైసీపీ ప్రభుత్వపాలన






కాకినాడ, మేజర్ న్యూస్ : భారతదేశంలోనే కాకుండా ప్రపంచంలోనే ఎంతో పేరున్న తిరుమల తిరుపతి దేవస్థానంతోపాటు పలు హిందూ దేవాలయాలలో గత వైకాపా పాలనలో చోటు చేసుకున్న సంఘటనలు ఎంతోమందికి తీవ్ర ఆవేదన కలిగించాయి. కల్తీ నెయ్యి వినియోగం వంటివి హిందువుల మనోభావాలను తీవ్రంగా బాధించాయి. తాజాగా భక్తులు ఎంతో భక్తితో సమర్పించిన కానుకలు దోచుకున్న ఘటన వెలుగులోకి రావడంతో మరోసారి హిందువులు తీవ్ర మనోవేదనకు గురయ్యారు. కానుకల దొంగలకు కఠిన శిక్షను విధించాలంటూ నినదించారు. దేశంలోనే ఎంతో పవిత్రంగా భావించే తిరుమల తిరుపతి దేవస్థానంలో దేవునికి కానుకగా భక్తులు వేసిన డబ్బును దోచుకోవటం మహా పాపం, గత వైసీపీ ప్రభుత్వ పాలనలోదొంగతనానికి పాల్పడిన రవి కుమార్‌తో పాటు దీని వెనుకున్న వైసీపీ సూత్రధారులను వెంటనే అరెస్టు చెయ్యాలని మాజీ మేయర్ మరియు తెలుగు దేశం పార్టీ రాష్ట్ర నిర్వాహక కార్యదర్శి సుంకర పావని తిరుమల కుమార్ డిమాండ్ చేశారు. బ్యానర్, ప్లకార్డులు ప్రదర్శించి పోస్టర్లను పలు సెంటర్లలో అతికించి నిరసన తెలిపారు.

# దోచుకున్న దొంగలను కటకటాల్లో పెట్టాలి

**– టిడిఆర్ బాండ్ల కుంభకోణంపై శాసనసభలో మాట్లాడిన ఎమ్మెల్యే వనమాడి**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** గత వైసిపి ప్రభుత్వ పాలనలో కాకినాడ నగరం నందు ప్రభుత్వ భూములపై టిడిఆర్ బాండ్ల మంజూరు చేయించి దోచు కున్నవారిపై చర్యలు చేపట్టాలని కాకినాడ సిటీ శాసనసభ్యులు వన మాడి కొండబాబు బుధవారం శాసన సభలో ప్రస్తావించారు. ఈ సందర్భ ంగా కొండబాబు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వ పాలనలో అప్పటి పాలకులు కాకినాడ నగరంలో ప్రభుత్వ భూములపై టిడిఆర్ బాండ్లు మంజూరు చేయించుకుని కార్పొరేషన్ సొమ్ములను దుర్వినియోగం చేశారని, టిడిఆర్ బాండ్ల కుంభకోణంపై అనేకసార్లు ఫిర్యాదు చేసినప్పటికీ అప్పటి వైసిపి ప్రభుత్వం అధికారులను సస్పెండ్ చేయడం, బదిలీలు చేయడం జరిగింది తప్ప టిడిఆర్ బాండ్లు మంజూరు చేయించుకున్న వారిపై ఎటువంటి చర్యలు చేపట్టలేదని, కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత టిడిఆర్ బాండ్ల కుంభకోణంపై విజిలెన్స్ దర్యాప్తు కూడా చేయడం జరిగిందని, కానీ నేటికీ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి 16 నెలలు కావస్తున్న టిడిఆర్ బాండ్ల కుంభకోణం దోషులపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని, టిడిఆర్ బాండ్ల కుంభకోణంపై సమగ్ర విచారణ చేపట్టి దోషులను శిక్షించాలని పేర్కొన్నారు.

# అన్నపూర్ణ దేవి అలంకరణలో అమ్మవారు



**ఎటపాక, మేజర్ న్యూస్ :** నవరాత్రుల్లో భాగంగా అమ్మవారు మూడవ రోజు శ్రీ అన్నపూర్ణాదేవి అవతారంలో భక్తులకు దర్శనమిస్తారు. అయితే దేవీ నవరాత్రులలో ప్రాంతాలను బట్టి అమ్మవారిని అలంకరణ చేస్తారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం గుండాల కాలనీ గ్రామంలో కనకదుర్గ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నవరాత్రి ఉత్సవాలో భాగంగా మూడవ రోజు అమ్మ వారు అన్నపూర్ణ దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా వివిధ రకాల పండ్లతో అలంకరణ, శ్రీ సూక్త సహిత సహస్ర కుంకుమార్చన, పంచామృత అభిషేకములు, అన్నపూర్ణాదేవి హోమం, నీరాజనం, మంత్రపుష్పం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. అనేక మంది భక్తులు అమ్మవారిని దర్శించుకొని తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కనకదుర్గ యూత్, గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అనధికార నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పురపాలక సంఘాల పరిధిలో అనధికార నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించాలని టౌన్‌ప్లానింగ్ రీజనల్ డైరెక్టర్ పి.నాయుడు సూచించారు. బుధవారం పెద్దాపురం పురపాలక సంఘం కార్యాలయంలో మున్సిపల్ కమీషనర్ కె.శ్రీకాంత్‌రెడ్డి అధ్యక్షతన పెద్దాపురం, సామర్లకోట, పిఠాపురం, గొల్లప్రోలు, ఏలేశ్వరం మున్సిపల్ పరిధిలోని టౌన్‌ప్లానింగ్ అధికారులకు, టౌన్‌ప్లానింగ్ సిబ్బందికి అనధికార నిర్మాణాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. దీనిలో భాగంగా టౌన్‌ప్లానింగ్ రీజనల్ డైరెక్టర్ నాయుడు అక్రమ లేఅవుట్లు, అనధికార నిర్మాణాలు, బిల్డింగ్ ప్లాన్‌లు, అడ్వర్టైజ్‌మెంట్స్ టాక్స్, ఆక్రమణలు వంటి వాటిపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం మున్సిపల్ టిపిఓ చింతా ఫణికుమార్, ఆయా పురపాలక సంఘాల టౌన్‌ప్లానింగ్ అధికారులు, టౌన్‌ప్లానింగ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బ్రేక్ ఫెయిల్... బీభత్సం సృష్టించిన ఆర్టీసీ బస్సు

**- కడింపాడు గ్రామానికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి సలాది సత్యనారాయణ మృతి**
**- కండిషన్లో లేకపోయినా అతి వేగంగా వెళ్తున్న ఆర్టీసీ బస్సులను చూసి బెంబేలెత్తుతున్న వాహనదారులు పాదచారులు**



**పెరవలి,మేజర్‌న్యూస్ :** ఇటీవల కాలంలో ఆర్టీసీ బస్సులు తరచూ రిపేర్లకు గురై ఎక్కడ పడితే అక్కడ రోడ్లపై నిలిచిపోవడం ప్రతి ఒక్కరు చూస్తున్నారు. మహిళలకు ఫ్రీ బస్సు జర్నీ ఇచ్చిన తర్వాత ఆర్టీసీ బస్సుల పరిస్థితి మరింత దారుణంగా తయారయింది. ఓవర్ లోడ్‌తో వెళ్తున్న ఆర్టీసీ బస్సులు ఎక్కడి కక్కడ ఆగిపోవడం తరచూ ప్రమాదాల భారినపడటం ప్రతిరోజు ఎక్కడో ఒక చోట జరుగుతూనే ఉంది. సరైన కండిషన్‌లో లేనప్పటికీ అతివేగంగా వెళుతున్న ఆర్టీసీ బస్సులను చూసి మోటార్ సైకిల్ లిస్టులు, పాదచారులు, భయభ్రాంతులకు గురవుతున్నారని స్థానికులు వాపోతున్నారు. సెప్టెంబర్ 23వ తేదీ మంగళవారం రాత్రి తణుకు నుండి పెరవలి మీదుగా రాజమహేంద్రవరం వెళ్తున్న స్పీడ్‌గా వెళ్తున్న తణుకు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు పెరవలి మండలం వచ్చేసరికి బ్రేక్ ఫెయిల్ కావడంతో రోడ్డుకు ఎడమ వైపు ప్రయాణిస్తున్న బస్సు కుడివైపుకు దూసుకు వెళ్లి మోటార్ సైకిల్ పై నిడదవోలు నుండి పెరవలి వైపు తన మోటార్ సైకిల్ పై వస్తున్న కడింపాడు గ్రామానికి చెందిన సలాది సత్యనారాయణ వయస్సు 51 సంవత్సరాలు అను వ్యక్తిని ఢీకొని తదుపరి ర్యాలీ త్రిమూర్తులు కు చెందిన ఇంటిలోకి దూసుకు వెళ్లినట్టు ప్రత్యక్ష సాక్షి కర్రి ఆంజనేయులు మేజర్ న్యూస్‌కు తెలియజేశారు.

పెరవలి వైపు ప్రయాణిస్తున్న సత్యనారాయణ తీవ్రంగాగాయపడటంతో అపస్మారకస్థితిలోకి వెళ్లిపోయారు. ఈ విషయం తెలుసుకున్న తీపర్రు జనసేన పార్టీ అధ్యక్షులు ప్రత్తిపాటి ప్రసాద్ కుమార్ తన కారులో గాయపడ్డ సలాది సత్యనారాయణ ను తణుకులోని ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకుని వెళ్లి జాయిన్ చేశారు. ఈ సంఘటనలో ఒక విద్యుత్ స్తంభం విరిగిపోయిందని యుద్ధ ప్రాతిపదికన విద్యుత్ నిలుపుదల చేసి సంబంధిత అధికారులకు సమాచారం అందించామని లేకపోతే మరింత ప్రమాదం జరిగేదని ప్రత్యక్ష సాక్షి కర్రి ఆంజనేయులు తెలియజేశారు. బ్రేక్ ఫెయిల్ కావడంతో ఇంట్లోకి బస్సు దూసుకు వెళ్లిందని డ్రైవర్ చెప్పినట్లు ఆంజనేయులు తెలియజేశారు. ఈ విషయాన్ని మంత్రి దుర్గేష్ కు తెలియ జేయడంతో మంత్రి దుర్గేష్ వెంటనే తణుకు ఆసుపత్రికి ఫోన్ చేసి బాధితు లకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారని అన్నారు. ఈ ప్రమాదం లో ర్యాలీ త్రిమూర్తులు ఇంటిలోని వారికి ఎవరికీ ఎటువంటి ప్రమాదం సంభవించకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.అయితే తీవ్ర గాయా లైన సలాది సత్యనారాయణ చికిత్స పొందుతూ మరణించినట్లు పెరవలి ఎస్సై ఎం వెంకటేశ్వరావు తెలియజేశారు. ఈ సంఘటనపై సలాది సత్య నారాయణ భార్య సలాది సత్య రాధ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ వెంకటేశ్వర రావు తెలియజేశారు.

# ఈవీఎంలుకు భద్రతకు పటిష్ట చర్యలు

**- జేసీ రాహుల్ మీనా**



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** ఈవీఎం, వీవీపాట్స్ (ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్) భద్రతకు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా అధికారులను ఆదేశించారు. బుధవారం కాకినాడ కలెక్టర్ కార్యాలయం వద్దనున్న ఈవీఎం గోదామును జేసీ రాహుల్ మీనా.. రెవిన్యూ, ఎన్నికలు అగ్నిమాపక, పోలీస్ శాఖల అధికారులు, జిల్లాలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈవీఎం గోదాము భద్రతకు చేపడుతున్న చర్యలను ఈ సందర్భంగా జేసీ అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈవీఎం, వీవీపాట్స్ భద్రతకు పటిష్ట చర్యలు చేపట్టాలని రెవెన్యూ, ఎన్నికల, అగ్ని మాపక శాఖల అధికారులను ఆదేశించారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి నెల ఈవీఎంల గోదామును పరిశీలించి నివేదిక పంపిస్తున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లాలోని గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి గోదామును క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతుందని జేసీ వెల్లడించారు.ఈ పరిశీలనలో జేసీ వెంట జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, జిల్లా అసిస్టెంట్ అగ్నిమాపక అధికారి సుబ్బారావుబీ కాకినాడ అర్బన్ తహసీల్దార్ వీ.జితేంద్ర, కలెక్టరేట్ ఎన్నికల విభాగం డీటి ఎం.జగన్నాథం రాజకీయ పార్టీల ప్రతినిధులు జి.సాయిబాబా (తెదేపా), ఎస్.అప్పారావు (బీఎస్పీ), పి.శ్రీనివాస్ (కాంగ్రెస్), ఆర్.వెంకటేశ్వరరావు (వైఎస్సార్సీపీ), సీహెచ్.రమేష్ బాబు (భాజపా), ఎ.సత్యనారాయణ (జనసేన), ఎంవీవీ.రమణ (సీపీఎం), ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడలో రణభేరి కార్యక్రమం



**అమలాపురం, మేజర్ న్యూస్ :** బహుజన్ సమాజ్ పార్టీ బీఎస్పీ ఆధ్వర్యంలో బుధవారం జరగబోయిన దళిత రణభేరి కార్యక్రమానికి చలువ విజయవాడ బయలుదేరినఅమలాపురం నియోజక వర్గం నియోజకవర్గ ఇన్చార్జ్ పొల మూరి మోహన్ బాబు, అధ్యక్షులు ప్రతాప్, జిల్లా ఉపాధ్యక్షులు జుత్తుక సత్యనారాయణ, కార్యదర్శి కోణాల ప్రకారం, జి.డి.ఎస్ రాజు, చందర్రావు, ఏడుకొండలు తదితరులు విజయ వాడ సభలో పాల్గొనున్నారు.

# శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానానికి పోటెత్తిన భక్తులు

**- అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మీ ఆధ్వర్యంలో భక్తులకు దర్శనం ఏర్పాట్లు**
**- భజన కార్యక్రమాలలో పాల్గొన్న భజన కళాకారులు**





**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట ణంలో వేంచేసియున్న శ్రీశ్రీ మరిడమ్మ అమ్మ వారి ఉభయ తెలుగు రాష్ట్రాలలో ప్రసిద్ది చెందిన పెద్దాపురం మరిడమ్మ అమ్మవారి దేవస్థానం ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా దేవి శరన్నవరాత్రులు దేవస్థాన అసిస్టెంట్ కమీషనర్ కె.విజ యలక్ష్మి ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. బుధవారం మూడవ రోజు అమ్మవారు అన్నపూర్ణాదేవిగా దర్శనమించ్చారు. అమ్మవార్కి బంగారు వెండి పుష్పార్చన నిర్వహించారు. అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మి ఆధ్వర్యంలో భక్తులకు, భవానీలకు దర్శనం ఏర్పాట్లు చేయడం జరిగింది. దీనిలో భాగంగా మూడవ రోజు శ్రీ సీతారామా మహిళా భజన సమాజం వడిశలేరు భజన గురువులు దువ్వా అచ్చారావు(వాసుదేవ), శ్రీ విఘ్నేశ్వర భజన కళాకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో భజన కార్యక్రమం అత్యం త వైభవంగా నిర్వహించారు. వీరికి దేవస్థాన అసిస్టెంట్ కమీషనర్ కె.విజ యలక్ష్మి దువ్వా అచ్చారావు బృందాన్ని శాలువతో సత్కరించి, అమ్మవారి చిత్రపటం, ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్‌కుమార్, సిబ్బంది ఎస్.వెంకట రమణ, వరహాలు, క్రాంతివీర్, లోవ, శివ, శ్రీ విఘ్నేశ్వర భజన కళాకారుల సంక్షేమ సంఘం జాయింట్ సెక్రటరీ మరియు శ్రీ శివరామ బాలభక్త భజన సమాజం అధ్యక్షులు పచ్చిపాల ప్రసాదరావు, సంఘం ఉపాధ్యక్షులు ఇనుగంటి రామకృష్ణ, మహిళా భజన సమాజం సభ్యులు, భక్తులు, తదితరులు ఉన్నారు. అనంతరం దేవస్థాన ఆధ్వర్యంలో అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు.

## అక్టోబర్ 15న తూర్పు గోదావరి రెడ్ క్రాస్ కొత్త మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలు

**- కలెక్టర్ కీర్తి చేకూరి**



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, తూర్పు గోదావరి జిల్లా శాఖకు నూతన మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలు అక్టోబర్ 15, 2025న ఉదయం 11 గంట లకు కలెక్టరేట్, ధవళేశ్వరం నందు గల ా+=ా హాల్‌లో నిర్వహించ నున్నాయని జిల్లా కలెక్టర్ డా. కీర్తి చేకూరి బుధవారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. ఈ సమావేశం జిల్లా కలెక్టర్, మరియు తూర్పు గోదావరి జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ వారి అధ్యక్షతన జరుగుతుందని తెలిపారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, తూర్పు గోదావరి జిల్లా శాఖకు కొత్త మేనేజ్మెంట్ కమిటీ సభ్యుల ఎన్నికలు ఈ సందర్భంగా జరగనున్నాయి. ఈ ఎన్నికలలో పాల్గొనుటకు జిల్లా రెడ్ క్రాస్ శాఖకు సభ్యత్వం కలిగిన పేట్రాన్, వైస్ పేట్రాన్, లైఫ్ మెంబర్స్ మరియు లైఫ్ అసోసియేట్ సభ్యులు తప్పనిసరిగా హాజరుకా వాలని కలెక్టర్ కీర్తి చేకూరి కోరడం జరిగింది.

## ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఫార్మసిలో ఎన్.ఎస్.ఎస్ డే సెలబ్రేషన్స్



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఫార్మసిలో ఎన్.ఎస్.ఎస్ డే సెలబ్రేషన్స్ సందర్భంగా విద్యార్థు లకు ఎన్. ఎస్.ఎస్ యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించేందుకు స్పార్క్ ఎన్.జి.ఓ సంస్థ నుంచి సాయి సందీప్, మరియు సాయి ప్రదీప్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా సాయి సందీప్ విద్యార్థులను ఉద్దేశించి సామాజిక కార్యక్రమాల్లో విద్యార్థులు చురుగ్గా పాల్గొనాలని, సామాజిక సేవ అనేది ప్రతి విద్యార్థి బాధ్యతగా చెప్పాలి అని, విద్యార్థి దశ నుంచి సామాజిక సేవ అనేది వారి దినచర్యగా అలవర్చుకోవాలి అని తెలియజేసారు.ఈ కార్యక్ర మంలో భాగంగా అత్యుత్తమ సేవలు అందించిన ఎన్. ఎస్.ఎస్ వాలంటీర్ విద్యార్థులకు సర్టిఫికెట్ మరియు మెడల్స్ ను బహూకరించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ప్రిన్సి పాల్ డా.రవిశంకర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి సేవా భావం కలిగి ఉండాలని సూచిస్తూ, విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్. ఎస్.ఎస్ కో - ఆర్డినేటర్ పి.ప్రశాంతి, ఎస్ శృతి,డా. వైదేహి, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## వాడపల్లి సన్నిధి భక్తజన పెన్నిధి

**- అన్నదాన భవన నిర్మాణానికి రూ.లక్ష విరాళం**





**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి ఆలయం బుధవారం వేలాదిమంది భక్తజనంతో కిటకిటలాడింది. ఈ సందర్భంగా పరిసరాలన్నీ గోవింద నామస్మరణతో ప్రతిధ్వనించాయి. ఐశ్వర్య లక్ష్మి హోమం, అష్టోత్తర పూజలు, కళ్యాణం, బాలభోగం, నివేదన తదితర కార్యక్రమాలను అర్చక స్వాములు ఘనంగా నిర్వహించారు.

భక్తులకు అన్నదాన సత్రంలో అన్నదానం చేశారు. రావులపాలెం మండలం ఊబలంకకు చెందిన మేడపాటి వెంకట సత్యనారాయణ రెడ్డి, వీరాజ్ రెడ్డి కుటుంబ సభ్యులు రూ.1,01,116లు వకుళమాత అన్నదాన భవన నిర్మాణానికి విరాళంగా అందించారు. ఈ సందర్భంగా దాతలకు దేవస్థానం చైర్మన్ ముదునూరి వెంకటరాజు స్వామివారి చిత్రపటం అందించారు.

# "ఏక్ దిన్,ఏక్ ఘంటా,ఏక్ సాథ్" విధిగా నిర్వహించాలి

**– ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా కలెక్టర్**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** జిల్లా, డివిజన్, మండల స్థాయిలోని, జిల్లా అధికారులు వారి శాఖ సిబ్బంది ఈ నెల 25న ఉదయం 08:00 గంటలకు వారి సంబంధిత కార్యాలయాలలో "ఏక్ దిన్, ఏక్ ఘంటా, ఏక్ సాథ్" దేశవ్యాప్త పరిశుభ్రత కార్యక్రమం విధిగా నిర్వహించాలని కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి ఉత్తర్వులు జారీ చేశారు. స్వచ్ఛతా హీ సేవా 2025 ప్రచారం కింద పౌరులను తమ పరిసరాలను శుభ్రపరచడానికి మరియు పరిశుభ్రత సంస్కృతిని ప్రోత్సహించడానికి గౌరవనీయులైనభారతప్రధానమంత్రి ఈకార్యక్రమాన్ని ప్రారంభించారని కాకినాడ జిల్లా కలెక్టర్ తెలిపారు. తదనుగుణంగా ఈ నెల 25న ఉదయం 08:00 గంటలకు "ఏక్ దిన్, ఏక్ ఘంటా, ఏక్ సాథ్" దేశవ్యాప్త పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యాలు క్లీన్‌లినెస్ డ్రైవ్. బహిరంగ ప్రదేశాలలో, స్థానిక పరిశుభ్రత ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం, వాటిలో పాల్గొనాలని ఆయన సూచించారు. బాధ్యతాయుతమైన అలవాట్లను అలవర్చు కోవాలన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించండి, వ్యర్థాలను వేరు చేయండి, ఇంట్లో కంపోస్ట్ చేయండి, పారిశుధ్య కార్మికులకు మద్దతు ఇవ్వండి, పారిశుధ్య కార్మికుల కష్టాన్ని గుర్తించి, వారిని అభినందించాలని జిల్లా కలెక్టర్ సూచించారు.స్వచ్ఛతా హీ సేవా పోర్టల్ మరియు అన్ని ప్రజా మాధ్యమాలలో అన్ని కార్యక్రమ వివరాలను అప్లోడ్ చేయాలని జిల్లా కలెక్టర్ అట్టి ఉత్తర్వులలో సూచించారు. జిల్లా, డివిజన్, మండల స్థాయిలోని అందరు అధికారులు వారి శాఖ సిబ్బంది 25.09.2025న ఉదయం 08:00 గంటలకు వారి సంబంధిత కార్యాలయాలలో జరిగే "ఏక్ దిన్, ఏక్ ఘంటా, ఏక్ సాథ్" దేశవ్యాప్త పరిశుభ్రత కార్యక్రమంలో తప్పకుండా పాల్గొని, స్వచ్ఛతా హీ సేవా పోర్టల్ మరియు అన్ని ప్రజా మాధ్యమాలలో అన్ని కార్యక్రమ వివరాలను అప్లోడ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.అన్ని మున్సిపాలిటీలు, అన్ని పంచాయతీలు, విద్యాసంస్థలు, యువజన సంఘాలు, సమాజ సంస్థలు సహా అన్ని రంగాల నుండి అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొనాలని కాకినాడ జిల్లా కలెక్టర్ ఆ ఉత్తర్వులలో పేర్కొన్నారు.

## ఎరువుల దుకాణాలు తనిఖీ -నాలుగు కెమికల్స్ బాటిళ్లు ల్యాబ్‌కు తరలింపు

**గండేపల్లి, మేజర్ న్యూస్ :** గండేపల్లి మండలం మల్లేపల్లిలో శ్రీదేవి ఎంటర్ప్రైజెస్, శ్రీ గణేష్ ఫెర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్,ప్రాథమిక సహాయ సహకార పరపతి సంఘం (సొసైటీ)లో సహాయ వ్యవసాయ సంచాలకులు జగ్గంపేట జి శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి జె లక్ష్మి బుధవారం ఎరువులు షాపులు తనిఖీలు నిర్వహించారు. అందులో ఉన్న ఎరువులు,పురుగు మందులు యొక్క వివరాలు షాపు నందు తనిఖీ చేసి మరియు అందులో ఉన్న ప్రొడక్ట్స్ ఉన్న నాణ్యత పరీక్ష కోసం నాలుగు శాంపిల్స్ తీశారు. మరియు షాప్ నందు మిగతా పురుగు మందులు యొక్క స్టాక్ వివరాలను అవి సక్రమంగా ఉన్నాయో లేదో తెలుసుకోవడం జరిగిందన్నారు. అంతేకాక ఏవైనా పరిమితులేని పురుగుమందులను అమ్మిని యెడల కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ప్రెసిడెంట్ దిడ్డి వెంకటరాజు (చిన్న శ్రీను), సొసైటీ సెక్రటరీ సింగులూరి వీర్రాజు, ఏఈఓ చంద్రమౌళి పాల్గొన్నారు.

# అసంపూర్తి కళ్యాణ మండపం నిర్మాణానికి కృషి చేస్తా

**– సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఛైర్మన్**



**కాజులూరు, మేజర్ న్యూస్ :** ఏళ్ల తరబడి అసంపూర్తిగా ఉన్న శెట్టిబలిజ కళ్యాణ మండపం పూర్తి చేసి వినియోగంలోకి తెచ్చేందుకు కృషి చేస్తానని సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఛైర్మన్, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం హామీ ఇచ్చారు. బుధవారం కాజులూరు మండలం దుగ్గుదూరు గ్రామంలో కళ్యాణ మండపం భవన నిర్మాణం ఉన్నా.. పూర్తిస్థాయిలో నిధులు లేక అసంపూర్తిగా ఉన్న శెట్టిబలిజ కళ్యాణ మండపానికి ఆయన కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. మాజీ ఎమ్మెల్యే హయాంలో నిర్మించిన ఈ కళ్యాణ మండపం నేటికీ అసంపూర్తిగా ఉండడంతో కూటమి పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు కళ్యాణ మండపం వినియోగంలోకి వచ్చేలా సహకరించాలని వాసంశెట్టి సత్యంను కోరగా, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ దృష్టికి తీసుకెళ్లటంతో పాటు, వ్యక్తిగతంగా కూడా సాయం అందించి కళ్యాణ మండపం పూర్తి చేసేందుకు అన్ని విధాలుగా సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ గ్రామస్తుల కోరిక మేరకు కళ్యాణ మండపం వినియోగంలోకి తెచ్చేందుకు తగు చర్యలు చేపడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు సత్యనారాయణ ( పెద్ద), కుడిపూడి గోవిందరావు (కొండ),లకాని కృష్ణ చైతన్య, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కనకదుర్గమ్మవారిని దర్శించుకున్న ముదునూరి వెంకటరాజు



**రావులపాలెం, మేజర్‌న్యూస్ :** మండలం పరిధిలోని ఈతకోట గ్రామంలో జాతీయ రహదారి కొత్త సెంటర్‌నందు కొలువై ఉన్న శ్రీకనక దుర్గమ్మవారిని కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి చెందిన ప్రముఖ పుణ్యక్షేత్రం వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామివారి దేవస్థానం నూతన ఛైర్మన్ ముదునూరి వెంకటరాజు బుధవారం నాడు దర్శించుకున్నారు వాడపల్లి దేవస్థానంకు ఇటీవల నూతన ఛైర్మన్ నియమితులైన ఆయన దసరా మహోత్సవాలను పురస్కరించుకుని ఈతకోట దుర్గమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి దుర్గామాత, దుర్గాదేవి అమ్మవార్లను దర్శించుకున్నారు. వెంకటరాజుకు అమ్మవారి ఆలయ కమిటీ ఛైర్మన్ వెలుగట్ల రామకృష్ణ, కమిటీ సభ్యులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికి పూలమాల వేసి దుస్సాలువాతో సత్కరించారు. ఆలయ అర్చకులు ఖండవిల్లి నారాయణాచార్యులు (నాని) ఆయన గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి హారతులిచ్చి అమ్మవారి ఆశీర్వాదం అందజేశారు. ఎన్డియే కూటమి నాయకులు, గ్రామ పెద్దలు ఆయనకు స్వాగతం పలికారు.దర్శనం అనంతరం ముదునూరి వెంకటరాజు మాట్లాడుతూ అమ్మవారి నవరాత్రుల సందర్భంగా ఈతకోట గ్రామంలోని దుర్గమ్మవారిని దర్శించుకోవడం జరిగిందన్నారు. భక్తులు అనుకున్న పనులు నెరవేర్చే తల్లిగా అమ్మవారు ప్రసిద్ధి చెందా రన్నారు. 7 శనివారాల వెంకన్నగా వాడపల్లి దేవస్థానం ప్రసిద్ధిగాంచి ందని, 9 శుక్రవారాలతో ఈతకోట శ్రీ కనకదుర్గమ్మవారి ఆలయం ప్రసిద్ధి చెందిందని ఆయన తెలిపారు. కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా భక్తుల యొక్క విశ్వాసంతో అమ్మవార్ల దర్శనం కోసం వివిధ ప్రాంతాల నుండి భక్తులు విచ్చేసి అమ్మవార్లను దర్శించుకుంటున్నారు. వాడపల్లికి వచ్చే భక్తులు శుక్రవారం సాయంత్రం వేళ ఇక్కడ అమ్మవారిని దర్శించు కుని బస చేసి వెంకన్న దర్శనానికి వస్తున్నారన్నారు. ఆ తల్లి జగన్మాత ఆశీస్సులు, వెంకన్నస్వామి అనుగ్రహం ప్రజలందరికి ఉండాలని, గ్రామాలు అభివృద్ధి చెందుతు దేశం సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని దర్శించుకున్నానని ఆయన అన్నారు. ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో శ్రీదేవి నవరాత్రుల మహోత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నారని, భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేసి సేవల్ని అందిస్తున్నా రన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కొత్తపేట అసెంబ్లీ కోకన్వీనర్ గండ్రోతు వీరగోవిందరావు, మండల తెలుగు రైతు అధ్యక్షులు యర్రంశెట్టి నాగేశ్వరరావు (బుజ్జి), తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు మిరియాల రాము, జనసేన పార్టీ గ్రామ అధ్యక్షులు యర్రంశెట్టి రాంమోహన్ రావు(రాము), సాయిబాబా ఆలయ కమిటీ మాజీ ఛైర్మన్ కడలి గోపి, ప్రజాసేవకుడు, వి.వి.వినా యక్ సేవా యూత్ సర్కిల్ అధ్యక్షులు గండ్రోతు దుర్గా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై ప్రత్యేక నిఘా



**కాకినాడ, మేజర్ న్యూస్ :** జాతీయ రహదారిపై పార్కింగ్ నిషేధంపై జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ ప్రత్యేక చర్యలు చేపట్టారు. నేషనల్ హైవే 16మీద ఆగి ఉన్న వాహనాల వలన రోడ్డు ప్రమాదాలు జరుగకుండా నివారించడానికి గాను విజయవాడకు చెందిన కెవై సొల్యూషన్స్ సంస్థతో ప్రత్యేక సాఫ్ట్వేర్ డెవలప్ చేయించి (యాంటీ పార్కింగ్ లేజర్ సిస్టం) ద్వారా జాతీయ రహదారి-16 మీద ఏదైనా వెహికిల్ పార్కింగ్ చేస్తే వెంటనే అయిదుగురు పోలీస్ అధికారులకి సైరన్, ఎస్సెమ్మెస్ ఫోన్ ద్వారా అలర్ట్ చేయడం జరుగుతుంది. తద్వారా సదరు వాహనాన్ని హైవే మీద నుంచి పక్కకు పెట్టించడం జరుగుతుంది. సదరు వాహనాన్ని హైవే మీద నుంచి తీసేవరకు కూడా ఆ ప్రాంతంలో సైరన్ మోగుతూనే ఉంటుంది. ఎస్పీ బిందు మాధవ్ ప్రత్యేక శ్రద్ధ పెట్టి తయారుచేయించి ప్రస్తుతం గండేపల్లి మండలం తాళ్లూరు గ్రామ పరిధిలో ట్రయిల్ రన్ చేయడం జరిగింది. బుధవారం నుండి ఈ సేవలు అందుబాటులోకి వచ్చాయి. వెనుక నుండి ఆగి ఉన్న వాహనాలను ఢీకొట్టి జరిగే ప్రమాదాలు నివారించడానికి పూర్తిగా ఉపయోగపడుతుంది.

# గొడ్డటిపాలెంలో ఆరోగ్య శిబిరం



**కరప, మేజర్ న్యూస్ :** అందరికీ ఆరోగ్యం ఉండాలనే ఉద్దేశంతో ప్రధానమంత్రి మోడీ జన్మదిన పుష్కరించుకుని స్వస్థ నారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.కాకినాడ రూరల్ కరప మండలం గొడ్డటిపాలెం సర్పంచ్ గోన అనూష ఆంజనేయులు ఆధ్వర్యంలో కరప పిహెచ్సి డాక్టర్ డాక్టర్ అఫ్రోజ్ సౌజన్యంతో స్వస్థనారి స్వశక్తి పరివార్ అభయాన్ మెగా మెడికల్ క్యాంపును నిర్వహించారు. ముందుగా ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం సర్పంచ్ గోన అనూష ఆంజనేయులు, డాక్టర్ అఫ్రోజ్, పంచాయతీ కార్యదర్శి త్రిపుర శంకర లు మాట్లాడుతూ భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలని స్వస్థనారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా నిర్వహించారని అందులో భాగంగానే ఈరోజు గొడ్డటిపాలెం గ్రామంలో మెగా మెడికల్ క్యాంపును నిర్వహించడం జరిగిందని తెలిపారు. సుమారు 200 మంది గ్రామస్తులకు వివిధ పరీక్షలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిజిహెచ్ నుంచి వైద్యులు డాక్టర్ సుస్మిత రావు, జనసేన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, భోగిరెడ్డి గంగాధర్, జనసేన సీనియర్ నాయకులు నక్క బ్రహ్మాజీ, నీటి సంఘం డైరెక్టర్ కడియాలు సత్యనారాయణ, సొసైటీ డైరెక్టర్ గంజా రాంబాబు, టిడిపి నాయకులు, వార్డ్ మెంబర్ చోడబత్తుల మణికంఠ, కరప పిహెచ్సి సూపర్వైజర్లు, వైద్య సిబ్బంది, అంగన్వాడీస్, ఆశ వర్కర్లు, కూటమి నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఓగా మురళీకృష్ణ పదవి బాధ్యతలు స్వీకరణ



**అమలాపురం, మేజర్ న్యూస్ :** డాక్టర్ బిఆర్అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆర్థిక గణాంక శాఖ అధికారి కార్యాలయం (సిపిఓ)లో సహాయ సంచాలకులుగా పనిచేస్తున్న ఎం.మురళీ కృష్ణ పదోన్నతి పొంది జిల్లా ఉపసంచాలకులు (సిపిఓ) గా బుధవారం పదవి బాధ్యతలు స్వీకరించిన అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్‌ని ఆయన ఛాంబర్ నందు మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.మురళీకృష్ణను అభినందించి సమర్థవంతంగా విధులు నిర్వహిస్తూ శాఖ పరంగా జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకుని రావాలని అభిలాషించారు.

# క్రొత్తగా 183 పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదన





**కాకినాడ, మేజర్ న్యూస్ :** రేషనలైజేషన్ ప్రక్రియలో భాగంగా జిల్లాలో క్రొత్తగా 183 పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదించామని జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకట్రావు తెలియజేసారు.బుధవారం ఉదయం కల ెక్టరేట్ కోర్టు హాలులో జిల్లాలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతిని ధులతో సమావేశం నిర్వహించి ఎన్నికల కమీషన్, రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు జిల్లాలో చేపట్టిన పోలింగ్ స్టేషన్ల రేషనలైజేషన్, ఓటరు జాబితాల స్పెషల్ ఇన్టెన్సీవ్ రివిజన్, జాబితాలలో మార్పులు, చేర్పులు, తొలగింపుల కొరకు అందిన ధరఖాస్తు ఫారమ్ల పరిష్కారం, బూత్ స్థాయి అధికారుల శిక్షణ తదితర అంశాలపై వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు జిల్లాలో ఓటరు జాబిల స్పెషల్ ఇన్టెసీవ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియ చేపట్టామని తెలిపారు. 2002లో నిర్వహించిన ఎస్ఐఆర్ ఓటరు జాబితాల రిఫరెన్స్గా ప్రస్తుత ఎస్ఐఆర్ జరుగుతోందని, ఈ నెలాఖరునాటికి ఈ ప్రక్రియ పూర్తి చేయనున్నామని తెలిపారు.అలాగే ఎన్నికల కమీషన్ ఆదేశాల ప్రకారం జిల్లాలో పోలింగ్ స్టేషన్ల రేషనలైజేషన్ ప్రక్రియను నిర్వహించి పోలింగ్ స్టేషన్ల పేరు మార్పులు, లొకేషన్ మార్పులు, ఓటర్ల సంఖ్య గరిష్ట పరిమితి 1150 గా కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేసామన్నారు. ఈ ప్రతిపాదనలపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో చర్చించి, వారి సూచనల మేరకు అవసరమైన సవరణలతో ఎన్నికల కమీషన్ ఆమోదం కొరకు సమర్పిస్తున్నామన్నారు. రేషనలైజేషన్లో భాగంగా జిల్లాలో 81 పోలింగ్ కేంద్రాలకు లొకేషన్ మార్పులు, 275 కేంద్రాలకు పేర్లు మార్పులు, కొత్తగా 183 పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదించడం జరిగిందని, ఈ మేరకు జిల్లాలో ప్రస్తుతం ఉన్న 1640 పోలింగ్ కేంద్రాల సంఖ్య రేషనలైజేషన్ అనంతరం 1823కు పెరుగుతో ందని తెలిపారు. అధికారికంగా డోర్ నెంబరు లేని ఓటర్లకు డోర్ నెంబరు జీరో అని నమోదు చేయడం జరుగుతుందన్నారు. డోర్ నెంబరు లేని కారణంగా అర్హులైన వారెవరూ ఓటు హక్కు కోల్పోరని, వారికి నోషనల్ డోరు నెంబరు కేటాయించడం జరుగుతుందని తెలియజేశారు. జిల్లాలో డోరు నెంబరులేని ఇళ్లకు నెంబర్లు కేటాయించాలని మున్సిపల్ కమీషనర్లు, పంచాయితీ అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగందని, అలాగే ఇంటింటి సర్వేలో బిఎల్ఓలతో ఇంటి నెంబర్లను నిర్ధారించి ఓటరు డేటాబేస్లో నమోదు చేయాలని ఈఆర్ఓలు, ఎఈఆర్ఓలను ఆదేశించామని తెలిపారు. జిల్లాలో బూత్ స్థాయి అధికారులకు ప్రత్యేక శిక్షణ కల్పిస్తున్నామని, అదే రీతిలో రాజకీయ పార్టీల బూత్ స్థాయి ఏజెంట్లకు కూడా శిక్షణ కల్పిస్తామని తెలిపారు. ఇందుకు జిల్లాలో అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు తమ బూత్ స్థాయి ఏజెంట్ల నియామకాలను పూర్తి చేసి వారి జాబితాలను సత్వరం అందజేయాలని డిఆర్ఓ కోరారు. జిల్లాలో ఫారమ్- 6, 6ఏ, 7, 8 ద్వారా అందిన 908 ధరఖాస్తులు పెండింగ్ ఉన్నాయని, వీఆర్ఓలతో ప్రతి వారం వీటిపై సమీక్షించి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపట్టామన్నారు.

ఈ సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులుగా టి.వి.సాంచీ (ఆప్), ఎస్.అప్పారావు (బిఎస్పి), సిహెచ్.రమేష్ బాబు (బిజెపి), కరణం ప్రసాదరావు (సిపిఐ-ఎం), పోలిశెట్టి శ్రీనివారావు (ఐ.ఎన్.సి), గదుల సాయిబాబు (టిడిపి), ఆర్.వెంకటేశ్వరరావు (వైఎస్ఆర్సీపి), ఎ.వి.వి.ఎస్. నారాయణ (జనసేన), ఎలక్షన్ సూపరింటెండెంట్ యం.జగన్నాధం తదితరులు పాల్గొన్నారు.

## బస్సు ప్రమాదంలో మరణించిన సత్యనారాయణ కుటుంబ సభ్యులను పరామర్శించిన శేషారావు



పెరవలి, మేజర్ న్యూస్ : తీపర్రు గ్రామంలో ఆర్టీసీ బస్సు అదుపుతప్పి ఇంట్లోకి దూసుకెళ్ళిన ఘటనలో గాయపడి తణుకు ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన పెరవలి మండలం కడింపాడు గ్రామానికి చెందిన సలాది సత్యనారాయణ కుటుంబ సభ్యులను సెప్టెంబర్ 24వ తేదీ బుధవారం నిడదవోలు మాజీ శాసనసభ్యులు తెదేపా ఇంచార్జ్ ఆంధ్ర ప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ బూరుగుపల్లి శేషారావు పరామర్శించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను ప్రమాద వివరాలు అడిగి తెలుసుకున్నారు. సౌమ్యుడు తన పని తాను చేసుకునే సలాది సత్యనారాయణ మృతి బాధాకరమని వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సలాది సత్యనారాయణ కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని బూరుగుపల్లి శేషారావు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెదేపా నాయకులు పెరవలి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమాజ సేవ కూడా చదువులో భాగమే

**- ప్రిన్సిపాల్ డా. కె.రత్న మాణిక్యం**



**చింతూరు, మేజర్ న్యూస్:** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా విభాగం ఆధ్వర్యంలో బుధవారం జాతీయ సేవా పథకం (ఎన్.ఎస్.ఎస్.) దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. రత్నమాణిక్యం తెలియజేశారు. ప్రిన్సిపల్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవాగుణం కలిగి ఉండాలని, మానవసేవే మాధవసేవ అని, సమాజ సేవా కూడా చదువులో భాగమేనన్నారు. యువత చెడు వ్యసనాలకులోను కాకుండా ఉత్తమ పౌరులుగా తయారు కావాలన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎమ్.శేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు సమాజ సేవ చేయడం ద్వారా వ్యక్తిత్వ వికాసాభివృద్ధి చెందుతుందన్నారు. కళాశాల సీనియర్ అద్యాపకులు జి.వెంకట్రావు మాట్లాడుతూ 1969 సెప్టెంబర్ 24న అప్పటి కేంద్ర విద్యాశాఖ మంత్రి డా. వి.కె.ఆర్.వి.రావు 37 విశ్వవిద్యాలయాలలో జాతీయ సేవా పథకం కార్యక్రమాన్ని ప్రారంభించారని, విద్యార్థినీ విద్యార్థులు చదువుతోపాటు సమాజంలో సామాజిక సేవా కలిగి ఉంటేనే దేశ అభివృద్ధి జరుగుతుందన్నారు. వాణిజ్య శాస్త్ర విభాగాధిపతి జి.హారతి మాట్లాడుతూ జాతీయ సేవ జాతీయ సమైక్యతకు శక్తివంతమైన సాధనం కాగలదున్నారు. విద్యాభ్యాసానికి ఆటంకాలు లేకుండా సమాజ సేవ చేసే అవకాశం ఎన్ఎస్ఎస్ కల్పిస్తుందన్నారు.ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ జి.సాయికుమార్ మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనుట వలన నాయకత్వ లక్షణాలు అలవడుతాయన్నారు. అనంతరం కళాశాల ఆవరణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# నష్టాల ఊబిలో కూరుకుపోయిన టెక్స్ టైల్ రంగాన్ని ఆదుకోండి

**- రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నుదన్నుగా ఉన్న మ్యానుఫ్యాక్చరింగ్ పరిశ్రమలకు ప్రభుత్వ వెన్నుదన్ను ఏది..?**




**పెరవలి, మేజర్ న్యూస్ :** నష్టాల ఊబిలో కూరుకుపోయిన టెక్స్ టైల్ రంగాన్ని రాష్ట్ర ప్రభుత్వమే ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సభ్యులు వంక రవీంద్రనాథ్ అన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నుదన్నుగా ఉన్న మ్యానుఫ్యాక్చరింగ్ పరిశ్ర మలకు ప్రభుత్వ వెన్నుదన్ను ఏది అని ఆయన ప్రశ్నించారు. సెప్టెంబర్ 24వ తేదీ బుధవారం ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్ శాసనమండలిలో మాట్లాడుతూదశాబ్దాలుగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఎంతగానో ఉపయోగపడ్డ మ్యానుఫ్యాక్చరింగ్ పరిశ్రమలు నేడు తీవ్ర నష్టాలతో సతమతం అవుతున్నాయని, ప్రభుత్వం కొత్త పరిశ్రమలకోసం చేస్తున్న సపోర్ట్ లో 10% శాతం కూడా ప్రస్తుత పరిశ్రమ కు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

సంప్రదాయ పరిశ్రమల మూలంగా అనేక లక్షల మంది కార్మికులు ఉపాధి పొందుతున్నారని, ప్రస్తుతం పాత పరిశ్రమలు కోవిడ్ తర్వాత నష్టాల ఊబిలో కూరుకుపోయి అవస్థలు పడుతున్నారని రవీంద్ర నాథ్ అన్నారు. ముఖ్యంగా టెక్స్టైల్ రంగం ద్వారా రాష్ట్రప్రభుత్వానికి 3000 కోట్ల జిఎస్టి వస్తుందని, 630 కోట్లు వేతనాల ద్వారా ఖర్చు చేస్తున్నాయని, ఈ రంగాన్ని ప్రభుత్వం సత్వరమే ఆదుకోవాలని రవీంద్ర నాథ్ డిమాండ్ చేసారు.పరిశ్రమలకు విద్యుచ్ఛక్తి ముఖ్య పాత్ర పోషిస్తుందని, ఎలక్ట్రికల్ సెస్ 6 పైసలనుండి రూపాయి కి పెంచడం పరిశ్రమలపై అధిక భారం పడుతోందని అన్నారు. సోలార్ వ్యవస్థ కూడా సరైన రూల్స్ లేకపోవడం మూలంగా, క్యాప్టివ్ ఎనర్జీ ని పరిశ్రమలు ఉపయోగించుకోలేక పోతున్నాయి అన్నారు.పాత పరిశ్రమలకు తగిన రాయితీలు సౌకర్యాలు కల్పించి ఆ రంగంలోని కార్మికులకు ఉపాధి కోల్పోకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని రవీంద్ర నాథ్ ప్రభుత్వం దృష్టికి తీసుకుని వచ్చారు.

## మండల పరిషత్ కార్యాలయంలో పీ4 పై శిక్షణ





**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం కార్యాలయ సూపరిం టెం డెంట్ ఎం.సత్యనారాయణ మూర్తి ఆధ్వర్యంలో మండలం లోని పంచాయతీ సెక్రటరీ లకు, సచివాలయ సిబ్బందికి పీ4 పై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భ ంగా సూపరింటెండెంట్ సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ ప్రతీఒక్కరూ పీ4 యాప్ను డౌన్లోడ్ చేసుకోవాలని, బంగారు కుటుంబాలకు ఏవిధంగా తొడ్పాటు అవసరమో వారికి ఏ విధంగా ఎవరి ద్వారా సహాయపడగలమో సహాయపడగలము, తదితర అంశాలపై శిక్షణ ఇవ్వడం జరిగింది. పీ4లో దత్తత తీసుకున్న కుటుంబాలను సచివాలయ సిబ్బంది ఎప్పటికప్పుడు యాప్లో అప్లోడ్ చేయాలని, అలాగే పీ4 లక్ష్యాలను అధిగమించేందుకు కృషి చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీలు నక్కా సత్యనారాయణ మూర్తి, బి.వి.వి.రమణ, శ్రీనివాసరావు, భార్గవ్, శ్రీనివాస్, ప్రతా ప్, త్సలికి దొరబాబు, దత్తు, కట్టమూరు సెక్రటరీ శ్రీనివాసరావు, కళావతి, పలువురు పంచాయతీ సెక్రటరీలు, పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 27,28న రామచంద్రపురంలో ఉద్యోగమేళా



**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆధ్వర్యంలో వారం వారం నిర్వహించే జాబ్ మేళాలో భాగంగా ఈ నెల 27, 28 తేదీల్లో ఉదయం 10 గంటలకురామచంద్రపురంలోని ఉపాధి భవన్లో జాబ్ మేళా జరుగుతుందని మంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ జాబ్ మేళాలో ఈ నెల 27న హైదరాబాద్ తుక్కుగూడ, మల్లాపూర్, శంషాబాద్ కు చెందిన సంటెక్ సోలార్ ఎనర్జీ, ఎలక్ట్రో సర్క్యూట్ సిస్టం, జిఎంఆర్ ఎయిర్ పోర్టులలో టెక్నిషన్స్, క్వాలిటీ డిపార్ట్మెంట్, స్కానింగ్ మరియు సిస్టం ఆపరేటర్లుగా 18 నుండి 28 సంవత్సరాలలోపు ఇంటర్, డిగ్రీ,బిటెక్, డిప్లొమా, ఐటిఐ చదివిన రూ.15,000లు నుండి రూ.25,000లు జీతముతో పని చేయుటకు. అలాగే ఈ నెల 28న తుక్కుగూడ, మేడ్చల్, మియాపూర్కి చెందిన ప్రీమియర్ ఎనర్జీ, రేడియంట్ ఎలక్ట్రానిక్స్, రెసొల్యూట్ స్టార్, వెం టెక్నాలజీస్లలో టెక్నిషన్స్, క్వాలిటీ డిపార్ట్మెంట్ లు గా 18 నుండి 28 సంవత్సరాలలోపు ఇంటర్, డిగ్రీ, బి.టెక్, డిప్లొమా, ఐటిఐ చదివిన రూ.15,000లు నుండి రూ.25,000లు జీతముతో పని చేయుటకు కావలెను. రామచంద్రపురం కేవీర్ హాస్పిటల్ వెనుక గల ఉపాధి భవన్ నందు ఈ ఇంటర్వ్యూలు నిర్వహించబడును. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అధినేత వాసంశెట్టి సత్యం మరియు ఉపాధి ప్రాజెక్ట్ డైరెక్టర్ రాంకుమార్ తెలిపారు. ఈ జాబ్ మేళాకు సంబంధించి మరిన్ని వివరములు కోసం 9948919949, 9515481671 నెంబర్లలో సంప్రదించగలరు.

## సతీష్ ప్రకాష్కి జెఎన్టీయుకె పిహెచ్డి



**కాకినాడ, మేజర్ న్యూస్ :** నిపుణుల బృందం సిఫార్సు మేరకు సతీష్ ప్రకాష్ కార్లపూడి సమర్పించిన సిద్ధాంత వ్యాసం జెఎన్టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొందినది. సతీష్ ప్రకాష్ కార్లపూడి మెకానికల్ ఇంజినీరింగ్ విభాగంలో పిహెచ్డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు లభించింది.సతీష్ ప్రకాష్ కార్లపూడి సమర్పించిన సిద్ధాంత వ్యాసం 'మెకానికల్ అండ్ ట్రైబోలాజికల్ కేరెక్టరిస్టిక్స్ ఆఫ్ 18 ఛీఐ-300 మారేజింగ్ స్టీల్ పార్ట్స్ మాన్యుఫాక్చర్డ్ బై లేజర్ పౌడర్ బెడ్ ఫ్యూజన్ ప్రాసెస్ (స్టాదీఖీ)' ను విశాఖపట్నంలోని విగ్నాన్'స్ ఐటీ మెకానికల్ ఇంజినీరింగ్ ప్రొఫెసర్ డా.నచారయ్య తాతా మరియు కాకినా డలోని జెఎన్టియుకె యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాకినాడ (యుసిఇకె) మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం ప్రొఫెసర్ డా.వి.వి.సుబ్బా రావు ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు.